

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 358 • పేజీలు : 12 • శుక్రవారం 20 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

## హిందీలోకి 37 వేల తీర్పులు



న్యూఢిల్లీ,సెప్టెంబరు 19 : స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సుప్రీం కోర్టు వెలువరించిన వాటిలో దాదాపు 37 వేల తీర్పు లను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా వెల్లడించారు.వివిధ భారతీయ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.సుప్రీం ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల్లో ఎక్కువగా హిందీలోకి అను వదించగా..ఆ తర్వాతి మిగతా 7లో

## 21న ఢిల్లీ సిఎంగా అతిషి ప్రమాణం



న్యూఢిల్లీ,సెప్టెంబరు 19 : ఢిల్లీ సీఎంగా అతిషీ శనివారం ప్రమాణం చేయనున్నారు. ఈ మేరకు ఆప్ వివరాలు వెల్లడించింది. సిఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత, అతిషి ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో అతిషీని ముఖ్యమంత్రిని చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆప్‌కి చెందిన రాజ్యసభ ఎంపీ అతిషి మిగతా 7లో

## ఆర్‌బీఐ వడ్డీరేట్లు తగ్గిస్తుందా..?



న్యూఢిల్లీ,సెప్టెంబరు 19 : అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నాలుగేళ్ల తర్వాత కీలక వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఫెడ్ నిర్ణయంతో ఇప్పటివరకు 5.25-5.5 శాతంగా ఉన్న వడ్డీరేట్లు 4.75-5 శాతానికి చేరినట్లయింది. ఈ నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా రానున్న ద్రవ్య పరపతి సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గించాలని పలువురు మిగతా 7లో



# మంచి నీటిని అందించాలి

- రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు
- సమీప జలాశయాల ద్వారా మంచినీటి సరఫరా
- 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉంది..
- 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు
- నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు
- శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి
- వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్ జీవన్ మిషన్ అలస్యానికి కారణం?

### గ్రామీణ నీటి సరఫరా,జల్ జీవన్ మిషన్‌లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

అమరావతి,సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక): రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వా రా సురక్షిత నీటిని అందించాలి.. ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ మిగతా 7లో

# తిరుమల లడ్డూ వివాదం..

7లో

- తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు - ల్యాబ్ రిపోర్ట్ విడుదల చేసిన టీడీపీ





# కశ్మీర్‌లో బిజెపిదే విజయం



- కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోదీ

శ్రీనగర్,సెప్టెంబరు 19 : జమ్మూకశ్మీర్‌పై కుట్ర లు చేసే ప్రతీ శక్తినీ ఓడించి తీరతాం. ఆర్టిక ల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగం గా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుం టు న్నారు అని ప్రధాని మిగతా 7లో

# వైసిపిలో త్యాగాలకు విలువ లేదు

- పవన్‌తో బాలినేని భేటీ..కలిసి నడుస్తానని వెల్లడి





అమరావతి,సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక): జనసేనాని పవన్‌తో కలిసి నడుస్తామని, కూటమి బలోపేతానికి కట్టుబడి ఉన్నామని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అలాగే పవన్‌తో బాలినేని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మిగతా 7లో



# ఆక్వాను దెబ్బతీసిన జగన్

- అన్నిరంగాలను విఫలం చేసినట్లే ఈ రంగం కూడా విఫలం
- ఏపీని ఆక్వా హబ్‌గా మారుస్తాం..
- మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు

7లో

# హోంమంత్రి అనితను కలిసిన నటి జెత్వానీ



- తనకు రక్షణ కల్పించాలని వినతి
- కేసు త్వరగా తేల్చేలా చేయాలని అభ్యర్థన

అమరావతి,సెప్టెంబరు 18 (ఆంధ్రపత్రిక): తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని వైసీపీ ప్రభుత్వంలో వేధింపులకు గురైన ముంబై నటి కాదంబరి జెత్వాని కోరారు. ఈ మేరకు గురువారం ఏపీ హోంమంత్రి అనితను రాష్ట్ర సచివాలయంలో కలిశారు. తనపై మిగతా 7లో

# కశ్మీర్‌లో ఉగ్రవాదం ఉండదు



- కాంగ్రెస్,పాక్ విధానాలు ఒక్కటే
- కశ్మీర్‌లో కూటమి గెలిచే అవకాశాలు ఎక్కువ
- ఘాటుగా స్పందించిన హోంమంత్రి అమిత్ షా

శ్రీనగర్,సెప్టెంబరు 18 : జమ్ము కశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ధరణపై పాక్ మంత్రి సమర్థనను కేంద్రహోంశాఖ మంత్రి మిగతా 7లో

# ఇచ్చిన హామీ నెరవేర్చాం

- చిత్తూరులో డయాలసిస్ యూనిట్..హామీ నెరవేరుస్తున్నా..
- అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో యూనిట్ సామర్థ్యాన్ని పెంచుతాం..
- వెల్లడించిన మంత్రి నారా లోకేశ్



అమరావతి, సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక): చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో రూ.3 కోట్లతో డయాలసిస్ యూనిట్‌ను మిగతా 7లో

# తిరుమల పవిత్రతను మనమే కాపాడుకోవాలి



- తిరుమల లడ్డూపై నిజాలు నిగ్గు తేల్చండి..
- ఉన్నతస్థాయి విచారణ లేదా సిబిఐతో విచారణ చేయండి
- తిరుమలపై టిడిపి,వైసిపిలు నీచ రాజకీయాలు చేస్తున్నాయి..
- చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందించిన పిసిసి చీఫ్ షర్మిల

అమరావతి,సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక): తిరుమలను అపవిత్రం చేస్తూ.. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె విజయవాడలో మిగతా 7లో



# ఆపరేషన్ బుడమేరు..

- ఆపరేషన్ బుడమేరుకు రంగం సిద్ధం..
- ఆక్రమణలను గుర్తించే పనిలో యంత్రాంగం
- ఈ లిమిట్‌లో 202 ఎకరాలకు గాను 70 ఎకరాలు ఆక్రమణ
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ, సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక): విజయవాడ క్యాంప్ ఆఫీస్‌లో ఆపరేషన్ బుడమేరుపై జలవనరుల శాఖ మంత్రి మిగతా 7లో

# దేశంలో జమిలి ఎన్నికలు అవసరం..



- ఏకకాల ఎన్నికలు జరగడం దేశానికి ఎంతో మేలు..
- జమిలిని ఆహ్వానించిన ఎపి బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి
- దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగితేనే అభివృద్ధి సాధ్యం..

రాజమండ్రి,సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక): దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేయడం ఆహ్వానించదగ్గ పరిణామమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జమిలి మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# శత వసంతాల అక్కినేని

'నటసమ్రాట్' అక్కినేని శతజయంతి నేడే.గత సంవత్సరం సెప్టెంబర్ 20 వ తేదీ నుంచి అక్కినేని కోలాహలం మొదలైంది.ప్రపంచమంతా వాడవాడలా విశేషంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.విగ్రహాల ఆవిష్కరణలు,ప్రత్యేక సంచికలు,ఛాయాచిత్రాల విశిష్ట ప్రచురణలతో కన్నులపండువగా ఈ సంబరాలు సాగుతున్నాయి.తెలుగు జన హృదయ సామ్రాజ్యాలను దోచుకున్న 'నటసమ్రాట్' అక్కినేని.ఆయనే అనేకసార్లు అన్నట్లుగా ఆయన జీవితం వడ్డించిన విస్తరి కాదు.తానే చెక్కుకున్న అద్భుతమైన శిల్పం,తానే గీసుకున్న అందమైన 'చిత్రం'.ఏ కాలేజీ చదువులు చదవని విద్యాధికుడు, ప్రపంచాన్ని,జీవితాన్ని విశ్వవిద్యాలయంగా భావించి, జీవించిన నిత్య అధ్యయనశీలి.చదువులంటే ఎంతో ఇష్టం.చదువుకున్నవారంటే అంతులేని గౌరవం.తను రాసిన 'అ ఆలు..' చదివితే చాలు, అతనెంతటి ఆలోచనాపరుడో తెలుస్తుంది.ఆ జీవితాన్ని సమీక్షిస్తే తెలుస్తుంది, ఆయనెంతటి సాధకుడో! అది ఒక ప్రయోగశాల.తొమ్మిది పదుల నిండుజీవితాన్ని పండించుకున్న పూర్ణ యశస్కుడు,కళాప్రపూర్ణుడు.భారతీయ చలన చిత్ర జగతిలో ఆయన వేసిన పాత్రలు అజరామరం.సాంఘిక సినిమాలు ఆయన ప్రత్యేకం. ముఖ్యంగా మహాకవులు,వాగ్గేయకారులు,మహాభక్తులు,కళాకారుల పాత్రలకు పెట్టింది పేరు. కాళిదాసు,తెనాలి రామకృష్ణ ఇలాగే ఉండేవారేమో అనిపిస్తుంది. జయదేవుడు, విప్రనారాయణుడు ఈయనే ఏమో!అని భ్రమ కలుగుతుంది.చాణుక్యుడు అచ్చు అలాగే ఉంటాడేమో అని అనుకుంటాం."స్పర్ధయాన్ వర్ధతే విద్య" అనే ఆర్యుల వాక్కు అక్కినేనికి నూటికి నూరుపాళ్ళు సరిపోతుంది.ఎన్టీఆర్ వంటి విద్యాధికుడు,పరమ ఆకర్షణా స్వరూపుడు అటు వైపు ఉండగా, తన ఉనికిని కాపాడుకుంటూ,తన విశిష్ట ముద్ర వేసుకోడానికి,ఎంత తపన పడ్డాడో?జగ్గయ్య వంటి చదువరులు,భానుమతి వంటి గడసరులు,సావిత్రి వంటి ప్రతిభామణులు ఉన్న కాలంలో,దీటుగా నిలబడడానికి ఎన్ని ధీరోదాత్తమైన ఆత్మదీపాలు వెలిగించుకున్నారో! అడుగడుగునా,అణువణువునా తనను తాను భద్రంగా కాపాడుకోవడానికి, గెలుపుగుర్రంపై స్వారీ చేయడానికి చెప్పలేనంత తపన పడ్డారు.ఆ తపనే తపస్సు.హైస్కూల్ విద్య కూడా దాటని అక్షరాస్యతతో,మహాకవి కాళిదాసు,తెనాలి రామకృష్ణ వంటి మహాకవుల పాత్రలు వేయడం బహు సాహసం,వేసి గొప్పగా మెప్పించడం బహు ఆశ్చర్యచకితం. నిజ జీవితంలో దైవభక్తి ఎరుగని మనిషి,పరమ భక్తులైన తుకారాం,విప్రనారాయణలుగా జీవించిన తీరు అనన్య సామాన్యం.అమరశిల్పి జక్కనగా ఆయన వేసిన ముద్ర ఆయనకే చెల్లింది.తెలుగు సినిమాలో డాన్సులు మొదలు పెట్టిన మొట్టమొదటిహీరో ఆయనే.ద్విపాత్రాపోషణం ఆయనతోనే మొదలైంది.'నవరాత్రి' సినిమాలో ఏకంగా తొమ్మిది పాత్రలు పోషించారు.ఆయనే తొలి నవలా నాయకుడు కూడా.ఇక ప్రేమికుడు, భగ్నప్రేమికుడు పాత్రలు ఆయనకే చెల్లాయి. 'దేవదాసు'గాఆ విశ్వరూపాన్ని చూడవచ్చు.హీరోకు ఆయన ఒక స్టైల్ తీసుకొచ్చారు.ఆ హెయిర్ కట్,ఆ మీసకట్టు,డ్రెస్ ను కొన్ని లక్షలమంది అనుకరించారు. ఆయన స్టైల్ కొన్ని తరాలను శాసించింది.కృష్ణా జిల్లాలోని గుడివాడ దగ్గర ఎక్కడో రామాపురం/ వెంకటరాఘవాపురం అనే కుగ్రామంలో జన్మనెత్తాడు. దిగువ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. పల్లెల్లో పొలాల్లో పనిచేసుకుంటూ,నాటకాలలో చిన్నచిన్న పాత్రలు వేసుకుంటూ నటప్రస్థానాన్ని ప్రారంభించారు.స్త్రీ పాత్రలు వేసి,తొలినాళ్ళల్లోనే అందరినీ ఆకర్షించారు.పాటలు, పద్యాలు పాడి,డాన్సులు వేసి తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు.ఘంటసాల బలరామయ్య చలువతో తన ప్రగతిభవనానికి మెట్లు కట్టుకున్నారు.16ఏళ్ళ వయస్సులోనే (1940) 'ధర్మపత్ని'తో సినిమా రంగంలో అడుగుపెట్టారు.20ఏళ్ళ ప్రాయంలోనే 'సీతారామ జననం'(1944)తో మొట్టమొదటగా కథానాయకుడు అయ్యాడు. అప్పటి నుంచి ఇక తిరిగి చూసుకోలేదు.అప్రతిహతంగాఏడు దశాబ్దాల పాటు మహాప్రస్థానం సాగింది. తొమ్మిదిపదుల వయస్సులోనూ 'మనం'లో జీవించి మెప్పించారు. జీవితంలో తుదిశ్వాస వరకూ నటించిన అరుదైన చరిత్రను లిఖించుకున్నారు.నటుడుగా విజృంభించడమే కాక,'అన్నపూర్ణ' బ్యానర్ లో ఆణిముత్యాల వంటి ఎన్నో సినిమాలను నిర్మించారు. తెలుగునేలపై చిత్రపరిశ్రమ ప్రభవించడానికి కృషిచేసి, సాధించినవారిలో అక్కినేనివారిది అగ్రశ్రేణి.కె.విశ్వనాథ్ లో దర్శకత్వ ప్రతిభ ఉందని తొలిగా గుర్తించినవారు అక్కినేని.కేవలం గుర్తించడమే కాక 'ఆత్మగౌరవం' సినిమాకు దర్శకుడుగా అవకాశమిచ్చి,ప్రోత్సహించినవారు కూడా ఆయనే. ఎక్కడ ప్రతిభ, పాండిత్యం వుంటే అక్కడ గుర్తించి,ఆ ప్రతిభామూర్తులను ప్రోత్సహించి, గౌరవించిన కళాహృదయుడు,ప్రతిభాపక్షపాతి అక్కినేని.మహాదాత కూడా.గుడివాడలో కళాశాల నిర్మాణానికి, అప్పుడు తన దగ్గర ఉన్న డబ్బు మొత్తం ఇచ్చివేసిన త్యాగశీలి.తన ప్రతిభ పట్ల,రేపటి పట్ల అచంచలమైన విశ్వాసంతో అంతటి దానం చేశారు.ఆ కాలేజీకి అక్కినేని నాగేశ్వరరావుపేరు పెట్టుకున్నారు.కేవలం గుడివాడ కాలేజీకే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ మొదలు ఎన్నో విద్యాలయాలకు భూరి విరాళాలు ఇచ్చారు.ఎందరికో, ఎన్నింటికో గుప్తదానాలు కూడా చేశారు.ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకుంటూనే,పాత్రత ఎరిగి దానం చేసే విజ్ఞత ఆయన సొత్తు.'అపాత్రాదానం' చేయకూడదన్నది ఆయన నియమం.తన విజ్ఞాన పరిధులను విశేషంగా విస్తరించుకోడానికై కవులు,మేధావులతో గడిపేవారు.సత్ సాంగత్యంలో గడపడం ఆయన నిత్యకృత్యం.50ఏళ్ళ వయస్సులోనే గుండె దెబ్బతిన్నది.అమెరికాలో ఆపరేషన్ చేయించుకొని పునరుత్తేజం పొందారు.అప్పటి నుంచి జీవనశైలిని ఎంతో మార్చుకున్నారు.తన శరీరాన్ని, మనసును అదుపులో ఉంచుకోడానికి ఋషి వలె కృషి చేశారు.గొప్ప సాధన చేశారు.గుండె చాలా తక్కువ శాతం మాత్రమే పనిచేసేది.అచంచలమైన మనోధైర్యం,విచక్షణతో హృదయాన్ని ధృడంగా నిలుపుకున్నారు.ఆ తీరు అన్యులకు సాధ్యపడదు.సునిశితమైన పరిశీలన,చురుకైన చూపులు, పాదరసం వంటి మెదడు,నిలువెల్లా రసికత,గుండెనిండా పట్టుదల,నిత్య కృషీవలత్వం అక్కినేని సుగుణాలు,సులక్షణాలు.అకడమిక్ గా తాను పెద్ద చదువులు చదువుకోలేదనే స్మృతితో,పిల్లలను బాగా చదివించారు. చదివించడమే కాక,ఎంతో క్రమశిక్షణతో పెంచారు.శ్రమ విలువ తెలియాలన్నది ఆయన సూక్తి. సినిమా జీవితంలోనూ,నిజ జీవితంలోనూ తన బలాలు,బలహీనతలు బాగా ఎరిగి నడుచుకున్నారు.తాను ఎక్కడ రాణించగలనో తెలిసి అక్కడ విజృంభించారు.ఎచ్చట గెలవలేనో ఎరిగి అచ్చట విరమించుకున్నారు.రాజకీయాల్లో అనేకసార్లు అవకాశాలు వచ్చినా, చిరునవ్వుతో తప్పించుకున్నారు.కానీ,రాజకీయాలను సునిశితంగా పరిశీలించడం ఎన్నడూ మానలేదు.రాజకీయ నాయకులతో విస్తృతంగా సంబంధాలను పెంచుకున్నారు. ఆయనకి అదొక 'ఆట'విడుపు.ఆయన నటించిన సినిమాలు, నిర్మించిన సినిమాలు అద్భుతమైన విజయాలు సాధించి రికార్డ్ సృష్టించాయి.నటుడుగా ఆయన పొందని సత్కారాలు లేవు,ఆయనను చేరని బిరుదులు లేవు.పద్మశ్రీ నుంచి పద్మవిభూషణ్ వరకూ,కళాప్రపూర్ణ నుంచి కాళిదాసు సమ్మాన్ వరకూ,డాక్టరేట్ నుంచి దాదాసాహెబ్ ఫాల్కే వరకూ అన్నీ వరించాయి.ఒక్క 'భారతరత్న' తప్ప, ఘనగౌరవాలన్నీ దక్కించుకున్నారు.'అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్' స్థాపించారు.దాదా సాహెబ్ ఫాల్కేతో సమానమైన పురస్కారాలను ప్రతి ఏటా చలనచిత్ర ప్రతిభామూర్తులకు సమర్పించాలని సంకల్పం చేసుకున్నారు.దేవానంద్ మొదలు రేఖ వరకూ ఎందరో ప్రజ్ఞాప్రముఖులు 'ఏ ఎన్ ఆర్ నేషనల్ అవార్డు' ను అందుకున్నారు.అక్కినేని మరణించిన తర్వాత వారి కుటుంబ సభ్యులు ఆ సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయం. "బండరాళ్లను సైతం అరగించుకో గలిగిన వయసులో,డబ్బులు లేవు.డబ్బులున్న నేడు వయస్సు లేదు" అంటూ జీవనసారాన్ని చెప్పిన తత్త్వవేత్త అక్కినేని.అక్కినేని వలె జీవించడం,జీవితాన్ని సాధించడం అందరికీ సాధ్యపడేది కాదు.నిన్న మొన్నటి వరకూ మన మధ్యనే నడచి వెళ్లిన అక్కినేని 'అమరజీవి'గా అనంతమైన కాలంలో అఖండగా వెలుగుతూనే ఉంటారు.

# అలుపెరుగని నట కౌశలానికి చిరునామా అక్కినేని

ఏ పాత్ర అయినా పరకాయ ప్రవేశం...మెప్పించి.. ఒప్పించే సామర్థ్యం...వయస్సుతో పాటు పెరిగిన ఉత్సాహం... అలుపెరగని నట కౌశలం... అనుక్షణం నటనలో సహజత్వం కోసం ఆరాటం..అలాంటి అద్భుత గుణాలకు ఆవాసమే అక్కినేని నాగేశ్వరరావు.తెలుగు సినిమా చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని సృష్టించి, తెలుగు ప్రేక్షకాభిమానుల ఆదరణ చూరగొన్న మహోన్నత వ్యక్తి. నాటక రంగం నుంచి సినిమాల వైపు వచ్చిన ఏఎన్నార్ తన నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారు. అక్కినేని నాగేశ్వరరావు కృష్ణాజిల్లా గుడివాడ సమీపంలోని వెంకట రాఘవపురంలో ఓ రైతు కుటుంబంలో 1924 సెప్టెంబరు 20న జన్మించారు. నాగేశ్వరరావుకు మూడున్నరేళ్ల వయసు ఉన్నప్పుడే తండ్రి మరణించారు. పొరుగు ఊరిలో ప్రాథమిక పాఠశాలలో చేర్పించినా చదువుపై ధ్యాస ఉండేది కాదు. గ్రామాల్లో జరిగే కోలాటాలు, భజన్లు, ఊరేగింపుల్లో పాటలు పాడే వారితో తిరుగుతూ.. అనుకరించేవారు. ఈ క్రమంలో పాటలు, పద్యాలు వంటపట్టాయి. తొలిసారి ఆరో తరగతిలో స్కూల్ పిల్లలతో కలిసి 'హరిశ్చంద్ర' నాటకంలో నారద పాత్ర వేశారు. పాఠశాల వార్షికోత్సవంలో చంద్రమతిగా స్త్రీ పాత్రలో నటించారు. ఇంటి నుంచి ప్రోత్సాహం ఉండటంతో నాటక సమాజాల్లో వేషాలు వేశారు. అలా స్త్రీ పాత్రల్లో స్థిరపడ్డారు. ఈ క్రమంలో ఓ సారి సినిమా అవకాశం వచ్చినట్టే వచ్చి పోయింది. ఆ తర్వాత నాటకాల్లో వేషాలు కొనసాగించారు.నాగేశ్వరరావుకు ధర్మపత్ని సినిమాలో అవకాశం వచ్చినా అందులో పిల్లలంతా కలిసి పాడుకునే పాట సన్నివేశంలోనే వేషం ఇచ్చారు. ఆ తర్వాత ముదినేపల్లిలోని ఎక్సెల్షియర్ క్లబ్ కార్యదర్శి దుక్కిపాటి మధుసూదనరావు ఒక నాటక ప్రదర్శనలో అక్కినేనిని చూసి తన నాటక సమాజానికి తీసుకెళ్లి శిక్షణ ఇప్పించారు. ఆ తర్వాత క్లబ్‌లో శాశ్వత ప్రాతిపదికన 'నాయిక' పాత్రలకు ఒప్పందం చేసుకున్నారు.క్లబ్ ప్రదర్శించిన తెలుగు తల్లి, సత్యాన్వేషణ, ఆశాజ్యోతి నాటకాలు ప్రాచుర్యం పొందాయి. ఈ క్రమంలోనే ఇతర జిల్లాల నుంచి నాటక ప్రదర్శనలకు క్లబ్‌కు ఆహ్వానాలు ఎక్కువయ్యాయి. అలా తెనాలి నుంచి ఆహ్వానం రావడంతో తెనాలిలో నాగేశ్వరరావు ఆశాజ్యోతి నాటకంలో స్నేహలత పాత్ర పోషణతో స్థానిక ప్రేక్షకులను మెప్పించారు. తిరుగు ప్రయాణంలోనే అక్కినేనిని అదృష్టం ఎదురొచ్చి స్వాగతించింది. అక్కడి నుంచే ఆయన జీవితం కీలక మలుపు తిరిగింది. నాటక రంగం నుంచి సినీ రంగానికి బీజం పడింది. తెనాలిలో ఓ ప్రదర్శన తర్వాత తిరుగు ప్రయాణంలో విజయవాడ రైల్వేస్టేషన్‌కు నాగేశ్వరరావు నాటక బృందం చేరుకుంది. తోటి సభ్యులతో కలిసి రైలు ఎక్కుతున్న నాగేశ్వరరావును అదే రైల్లోని ఫస్ట్‌క్లాస్ ఏసీలో ఉన్న ప్రతిభా సంస్థ ఘంటసాల బలరామయ్య గమనించారు. దగ్గరకు పిలిచి పేరు, ఊరు వివరాలు తెలుసుకుని 'సినిమాల్లో నటిస్తావా?' అని అడిగారు. సీతారామ జననం సినిమాలో శ్రీరాముడు పాత్రధారి కోసం అన్వేషిస్తున్న నిర్మాత బలరామయ్య దృష్టిలో పడిన నాగేశ్వరరావు, ఆయన ఆహ్వానంతో దుక్కిపాటి మధుసూదనరావుతో కలిసి 1944 మే 8న చెన్నైలో అడుగుపెట్టారు. చెప్పినట్టే బలరామయ్య అవకాశమిచ్చి ఆశీర్వదించారు. అప్పటి నుంచి నటనలో వెనుదిరిగి చూడలేదు. దాదా సాహెబ్ ఫాల్కే, పద్మ విభూషణ్ వంటి అత్యున్నత



గౌరవాలను అందుకున్నారు. చివరగా 'మనం' సినిమాలో కొడుకు, మనుమడితో కలిసి నటించి అక్కినేని మూడు తరాల నటనను వెండి తెరపై పూయించారు.తెలుగు సినీ చరిత్రకు నిలువెత్తు ఉదాహరణ నాగేశ్వరరావు జీవన ప్రస్థానం. అందుకే ఆయన విలక్షణకు, క్రమశిక్షణకు ఆదర్శ ప్రాయుడు. క్రమశిక్షణతో కెరీర్ ప్లాన్ చేసుకొంటే ఎలా పెరగవచ్చనే దానికి 'అక్కినేని' జీవితమే గొప్ప ఉదాహరణ. అక్కినేని నాగేశ్వరరావు నటించిన తొలిచిత్రం 'ధర్మపత్ని' అయినప్పటికీ నటుడిగా జన్మించింది మాత్రం 'సీతారామజననం. ఆ చిత్రంలో అవతార శ్రీరాముడిగా నటించిన అక్కినేని, 'శ్రీరామరాజ్యం' చిత్రంలో వాల్మీకి పాత్రను పోషించడం ఒక విశేషం. తెలుగు సినిమాతో పాటే తన పేరు ప్రఖ్యాతులను పెంచుకూంటూ వచ్చి చివరకు తెలుగు సినీరంగానికే వాల్మీకి అయ్యారు. 1941 నుంచి 2011 వరకు తెలుగులో ఆయన నటించిన 30 చిత్రాలు 175 రోజులు ప్రదర్శించబడ్డాయి. ఇక తమిళంలో కూడా అక్కినేని నాగేశ్వరావు నటించిన మూడు చిత్రాలు 175 రోజులు ప్రదర్శించబడ్డాయి.. అవి దేవదాసు, ఎంగల్ వీట్టు మగాలక్ష్మీ, కళ్యాణ పరిసు.అక్కినేని నాగేశ్వరావు నటించిన, ప్రతిభా వారి 'బాలరాజు' చిత్రం విజయవాడలో 1948 ఫిబ్రవరి 26న రిలీజై రోజుకు మూడు ఆటలతో 428 రోజులు ప్రదర్శించబడింది. ఈ చిత్రంలా ఆనాడు ఏ చిత్రం ప్రదర్శించబడలేదు. పైగా ఈ చిత్రం వసూలు చేసిన కలెక్షన్స్ ఆనాడు ఏ చిత్రం వసూలు చేయలేదు. నాగేశ్వరావు నటించిన 43వ చిత్రం 'రోజులు మారాయి చిత్రం 17 కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకుంది. అక్కినేని నాగేశ్వరావు నటించిన 'ముగ్గురు మరాఠీలు' చిత్రంతో శతదినోత్సవ వేడుకలు జరుపుకోవటం ప్రారంభమయ్యింది.తెలుగు చలనచిత్ర రంగంలో అక్కినేని నాగేశ్వరావు మొదటిసారిగా ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ సమర్పణలో విజయచాముండేశ్వరి పిక్చర్స్ (సావిత్రి స్వంత సంస్థ) వారి 'నవరాత్రి' చిత్రంలో తొమ్మిది పాత్రలను పోషించి మెప్పించారు. ఇలా తొమ్మిది పాత్రలు పోషించిన ఏకైక తెలుగు నటుడు అక్కినేని నాగేశ్వరావు. 'నవరాత్రి' చిత్రం 1966 ఏప్రిల్ 22 న విడుదలైంది. అన్నపూర్ణ పిక్చర్స్‌వారు నిర్మించిన 'ఇద్దరు మిత్రులు' చిత్రంలో మొదటిసారిగా ద్విపాత్రాభినయం గల పాత్రలు ధరించారు. ఈ చిత్రం 1961 డిసెంబర్‌లో విడుదలై రజతోత్సవం (175 రోజులు) జరుపుకుంది. అలాగే, సినిమా విడుదల కాకుండానే 30 వేల గ్రామ ఫోన్ రికార్డులుగాని క్యాసెట్లు గానీ అమ్ముడు పోవడం అనేది ఎప్పుడు జరగలేదు. ఈ రికార్డు కేవలం అక్కినేని నాగేశ్వరావు నటించిన 200వ చిత్రం 'మేఘసందేశం'కు దక్కింది. లక్ష యూనిట్లు రికార్డుల అమ్మకాన్ని జరుపుకుంది. 'గోల్డెన్ డిస్క్' సాధించిన ప్రప్రథమ తెలుగు , దక్షిణ భారత చలన చిత్రం, ఆయన నటించిన 'మేఘసందేశం' మాత్రమే కావడం విశేషం. అక్కినేని తొలి స్వర్ణోత్సవ చిత్రం 'దసరాబుల్లోడు', తెలుగులో తొలి ద్విపాత్రాభినయం చేసిన నటుడు అక్కినేనే. 'సీతారామ జననం' చిత్రంతో మొదలు పెడితే.. 'మాయాబజార్', 'చెంచులక్ష్మీ', 'భూకైలాస్', 'శ్రీకృష్ణార్జునయుద్ధం', 'బాలరాజు', 'రోజులు మారాయి', 'నమ్మినబంటు', 'మిసమ్మ', 'గుండమ్మకథ', 'సంసారం', 'బ్రతుకు తెరువు', 'ఆరాధన', 'దొంగ రాముడు', 'డాక్టర్ చక్రవర్తి', 'అర్ధాంగి', 'మాంగల్యబలం', 'ఇల్లరికం', 'శాంతి నివాసం', 'వెలుగు నీడలు', 'దసరా బుల్లోడు', 'భార్యాభర్తలు', 'ధర్మదాత', 'బాటసారి', 'దేవదాసు', 'ప్రేమనగర్', 'ప్రేమాభిషేకం', 'మేఘ సందేశం', 'సీతారామయ్య గారి మనమరాలు'.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరపురాని చిత్రాలు.. మరెన్నో అద్భుతమైన పాత్రలు.. అయితే ఎన్నో అపురూపమైన పాత్రలు వేసిన అక్కినేని విలన్ పాత్రలకు మాత్రం దూరంగా ఉన్నారు. అలా ఎందుకు జరిగిందో ఓ సందర్భంలో ఆయనే స్వయంగా వెల్లడించారు. 'నా పర్సనాలిటీ(రూపం), కంఠం దుష్టపాత్రలకి సరిపోవు. ప్రేక్షకులు నన్ను విలన్‌గా అంగీకరించరనిపించింది. అందుకే ఎప్పుడూ విలన్ పాత్ర పోషించలేదు' అని నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. 1940లో 'ధర్మపత్ని' సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి ప్రవేశించిన అక్కినేని నాగేశ్వరరావు సుమారు 250 సినిమాల్లో నటించారు. 2014లో వచ్చిన 'మనం' ఆయన ఆఖరి సినిమా.భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నెలకొల్పి, తనకెంతో భవిష్యత్ ఇచ్చిన సినీ కళామతల్లి రుణం తీర్చుకున్నారాయన. తుదిశ్వాస వరకూ నటిస్తూనే ఉండాలనే తన కోరికను నెరవేర్చుకున్నారు అక్కినేని. తనయుడు నాగార్జున, మనవళ్లు నాగ చైతన్య, అఖిల్‌తో కలిసి తెరపంచుకుని, తను నటించిన చివరి చిత్రంగా.. 'మనం' రూపంలో అక్కినేని కుటుంబానికి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఓ మధురమైన జ్ఞాపకాన్ని మిగిల్చి వెళ్లారు.'బాలరాజు'గా 'కీలుగుర్రం' ఎక్కి.. 'లైలాను%-మజ్నూలా ప్రేమలో ముంచి.. పారూ కోసం 'దేవదాసు'లా మారి.. 'అనార్కలి' కోసం సలీంలో పరకాయ ప్రవేశం చేసి.. 'మూగ మనసు'తో ముద్ద బంతి పువ్వును మురిపించి.. 'నవరాత్రి'లో నవరస నటన ప్రదర్శించి.. 'దసరా బుల్లోడు'గా దుమ్ములేపి.. 'ప్రేమనగర్'కు 'మేఘసందేశం' పంపించి.. అభిమానులకు 'ప్రేమాభిషేకం' చేసి.. 'మనం' అంతా ఒక్కటే నంటూ మూడు తరాలతో ముచ్చట చేసి దివికేగిన నటసామ్రాట్ అక్కినేని. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా.. ఆయన పోషించిన వివిధ పాత్రల రూపంలో ఎప్పుడూ మనతోనే ఉంటారు. తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంతకాలం 'అక్కినేని' నటించిన పాత్రలు ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకూనే ఉంటాయి.

**దాసరి దుర్గాప్రసాద్**

# అసూయతో అనర్థమే

అకరుణత్వ మకారణ విగ్రహం /పరధనే పరయౌషితి చ స్పృహా/ సుజ న బంధుజనేష్వ సహిష్ణుతా/ ప్రకృతి సిద్ధ గుణంహి దురాత్మనామ్ ". నిర్ద యబీ అకారణ కలహశీలతబీ పరధనమునకు, పర స్త్రీలకు ఆశపడుట సజ్జనుల పట్ల, బంధువుల పట్ల ఓర్వలేనితనము తో ఉండుట.... దుర్జనుల స్వభావాలు అంటాడు భర్తృహరి.పరుల ఉన్నతిని ఓర్చుకోలేని గుణాన్నే అసహిష్ణత లేదా అసూయ అంటారు. ఇది దుర్జనుల స్వభావం. తోటివారి ఎదుగుదలకు సంతోష పడటం, వీలై తే వారు మరింత పురోభివృద్ధి పొంద డానికి తోడ్పడటం, చేతనైతే వారి స్థాయికి తామూ ఎదగడానికి ప్రయ త్నించడం వివేకవంతుల లక్షణం. అసూయ అనలం... అంటే నిప్పు వంటిది. దానిని ప్రారంభంలోనే ఉపశ మింప చేయాలి. లేకుంటే అది క్రమంగా రాజుకొని పెను మంటగామారి సర్వా న్నీ భస్మీభూతం చేస్తుంది. మన పురాణాలలో అసూయ వలన అధోగతి పాలైన వారి దృష్టాంతాలు ఎన్నో మన కు కన్పిస్తాయి.రామాయణంలో దశరథుని ముద్దు ల భార్యగా, అపురూప సౌందర్యరాశి గా, సవతి కొడుకైన శ్రీరాముని తన స్వంత కొడుకు భరతుని కంటే ఎక్కువ గా అభిమానించిన ప్రేమమూర్తిగా మొదట కనిపించిన కైకేయి- మంధర చెప్పుడు మాటలు విని, ఒక సాధారణ స్త్రీ లాగా, తన కొడుకును రాజును చేయడానికి శ్రీరాముని పట్టాభిషేకాన్ని చెడగొట్టి, అతనిని అడవులకంపిన అసూయాపరురాలిలాగా మారిపోతుం ది. తాను అసూయ వలన చేసిన దుస్సా హసం ఫలితంగా ఎంతగానో తాను అభిమానించిన శ్రీరామునికి దూరమై, పుత్రవియోగ భారంతో ప్రాణాలు విడిచిన భర్తను కోల్పోయి, ప్రజల దృష్టిలో అపనిందకు గురైంది. ఎవరి సుఖం కోసం తానింత చేసిందో ఆ కొడుకే ఆమెను ఛీత్కరించుకొని, రాజు గా పట్టాభిషేకం చేసుకోకుండా, అన్న గారి పాదుకలను సేవిస్తూ, ఆయన ప్రతినిధిగా నిలిచి, ఒంటరిగా నందిగ్రామంలో, తల్లికి దూరంగా, వనవాస దీక్షలో ఉండిపోయాడు. తన అసూయ వలన కైకేయి మూటగట్టుకొన్నది పుట్టెడు దుఃఖం, అవమాన భారం... అంతే.ఇక తనకంటే ఎంతో సౌందర్యవతి అయిన సీతమ్మ ఆయన దగ్గర ఉండబ ట్టే శ్రీరాముడు తనను ఒల్లకున్నాడని అసూయతో రగిలిపోయిన, శూర్పణ ఖ సీతమ్మను చంపబోయి, లక్ష్మణుని చేతిలో తన ముక్కు చెవులు ఖండింప బడగా, సీతను రామునికి దూరం చేయాలనే దురుద్దేశ్యంతో తన అన్న అయిన రావణుని ప్రేరేపించి, సీతమ్మను అతడు అపహరించేలా చేసింది. ఆమె అసూయకు ఫలితం.... ఆమె పుట్టింటి బంధువులందరితో బాటు యావత్ లంకా నగరం నశించి పోవడమే.మహాభారతంలో అసూయకు మారు పేరుగా గాంధారి మనకు గోచరి స్తుంది. తనకంటే ముందుగా తన తోడి కోడలు కుంతికి సంతానం కలిగిన విషయం తెలిసి అసూయతో రగిలిపోయి తన గర్భ విచ్ఛిత్తికే కారకురాలైంది. వ్యాసుని అనుగ్రహంతో ముక్కలైన పిండాలన్నీ నూటొక్క (101) శిశువు లుగా ఆమె ఒడి చేరాయి. లేకుంటే ఆనాడే కురువంశ క్షయం జరిగి ఉండేది. అందుకే గర్భవతులు చెడు ఆలోచన లు తమ మనసులలోకి రానివ్వకూడ దని పెద్దలు చెబుతారు. గాంధారి చెడు తలపులే ఆమె సంతానానికి వారసత్వముగా సంక్రమించాయి. అందునా ఆమె పెద్దకొడుకు దుర్యోధనుడు అసూ యాధనుడుగా నిరంతరం దాయాదు లైన పాండవుల వినాశనాన్ని కోరే వాని గా రూపుదిద్దుకొన్నాడు. పాండవుల మంచితనం, కీర్తిప్రతిష్ఠలు, విద్యాపరా క్రమాలు సుయోధనునికి కంటగింపులై నాయి. ఓర్వలేనితనంతో వారిని లాక్షాగృహంలో తగుల బెట్టించి చంపించడానికి, భీమునికి విషం పెట్టడానికి, సముద్రంలోకి త్రోయ డానికి, మాయాద్యూతంలో వారి సమ స్త సంపదలు దోచుకోడానికి, ద్రౌపదిని నిండు సభలో అవమానించడానికి కూడా అతడు వెనుకాడలేదు. రాజసూయ యాగం సందర్భంలో పాండవుల సంపద, వైభవం దుర్యోధనునిలో అసూయను మరింత రగుల్కొలిపింది. అత ని అసూయ ఫలితంగా బంధు, మిత్ర, పరివార సమేతంగా నశించి పోవడం తప్ప అతనికి మిగిలిందేమీ లేదు.ఇదేవిధంగా కశ్యప ప్రజాపతి భార్య లలో కద్రువకు తొలుత సంతానం కలిగి నది అన్న అసూయతో వినత తన గర్భ విచ్ఛిత్తికి పాల్పడడం వలన, ఆమె గర్భం నుండి పూర్తిగా దేహం ఏర్పడని, (కాలి తొడల క్రింది భాగం ఏర్పడని) అనూరుడు ఆమెకు జన్మించడం తెలిసినదే! దేవతలకే గురువైన బృహస్పతి కూడా తన సోదరుడైన సంవర్తునిపై అసూయతో రగిలిపోయి అతడు మరుత్తునితో చేయిస్తున్న యాగాన్ని ధ్వంసం చేయించడానికి ఇంద్రాది దేవతలను పురికొల్పాడని రామాయణం చెబుతోంది. " బోద్ధారో మత్సరగ్రస్తాః " అని భర్తృహరి అభిప్రాయ పడటానికి ఇంతకంటే నిదర్శనమేముంది ? ఆయుధంకన్నా అసూయ ప్రమాద కరమైనది అంటారు. తనకు కాకుండా రుక్మిణికి పారిజాత పుష్పాన్ని శ్రీకృష్ణ డిచ్చాడని విని అసూయతో కోపగిం చింది సత్యభామ "పారిజాతాపహరణ ము" అనే ప్రబంధంలో. తనను బుజ్జగించడానికి వచ్చిన శ్రీకృష్ణుని కోపంతో కాలితో తొలగదోసింది. ముక్కుతిమ్మన తన పారిజాతాపహరణ కావ్యంలో ఆ సన్నివేశాన్ని ఇలా వర్ణించాడు :" ఈసున పుట్టి డెందమున హెచ్చిన శోక దవానలంబుచే/ గాసిలి ఏడ్చె ప్రాణవిభు కట్టెదుటన్ లలితాంగి పంక జ / శ్రీసఖమైన మోముపయి చేల చెరంగిడి బాలపల్లవ / గ్రాసక కషాయ కంఠ కలకంఠ వధూకలకాకలీధ్వనిన్". సవతి మీద అసూయ పడడం వల న సత్యభామ మనసులో పుట్టి, చెలరే గిన దవానలం కారణంగా, ఆమె ముఖ ము మీద ముసుగు కప్పుకొని భర్త సమక్షంలో దుఃఖ పడటమే కాక, తన ఎడమ కాలితో భర్త ముఖాన్ని తోసివే సిందట. అసూయ ఎంత కానిపనినైనా చేయిస్తుందనడానికి ఇది నిదర్శనం. "పేరలుకన్ చెందినయట్టి కాంతలుచిత వ్యాపారముల్ నేర్తురే ?". అంటే "అసూయ అనేది భయంకరమైనది, అది చేయరాని పనులను చేయిస్తుంది" అని అర్థం చేసుకోవాలి. ఈ విధంగా గొప్ప గొప్ప వారే అసూ యకు గురియై అనర్థాలు తెచ్చిపెట్టుకొ న్న ఉదంతాలు మన పురాణాలలో, ప్రబంధాలలో ఇంకా చాలా ఉన్నాయి. వీటిద్వారా మనం గ్రహించాల్సిందేమిటి అంటే అసూయ అనేది బాగు చేయుటకు వీలు కాని అతి పెద్ద జబ్బు. దాని వలన మనుషులు క్రుంగి కృశిస్తారు. అది విషంలాగా పనిచేసి మన మానసిక ఆరోగ్యాన్ని, మనలో ఉండే మంచి గుణాలనూ నాశనం చేస్తుంది.

**గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి**

# అప్పుడే పదేళ్లయిపోయిందా?



అప్పుడే పదేళ్లయిపోయిందా? మనలను ఆ మంద్ర మధుర మాండొలిన్ సామ్రాట్టు వదలి!.. విధి ఎంత నిర్దయుడు? నిజానికి శ్రీనివాస్ సంగీతానికి మరణం లేదు.అతనెప్పుడూ సంగీతప్రియుల మనసులలో చిరంజీవే!! ఆ నాదమూర్తికి నీరాజనం !'ఇంట గెలిచి రచ్చ గెలవమని' సామెత..అయితే అది, తెలుగునాట పుట్టిన,మా శాస్త్రీయ సంగీత కళాకారుల విషయంలో తారుమారు అయిన సందర్భాలే ఎక్కువ.ఇక్కడ పుట్టిన ప్రతిభావంతులు అనేకమంది ఇక్కడ ఆదరణ కరవై,తమిళనాడు వలస వెళ్ళి, పేరు తెచ్చుకున్న తరువాత, మనవాళ్లు వారిని పిలిచి,గౌరవించడం చూస్తూ ఉంటాం.అందుకు ఒక ఉదాహరణ వివరిస్తాను.. అది పాలకొల్లు పట్టణం...వీధిలో దేదీప్యమానమైన దీపకాంతులతో ఒక పెళ్లిబృందం ఊరేగింపుగా వస్తోంది. పట్టుచీరెలు,వంటినిండా నగలతో ఆడవారు, సూటూబూటూ ధరించి మగవారూ నడుస్తుండగా,పూలరథంలా అలంకరించబడిన విదేశీకారు వెనకగా వారిని అనుసరిస్తోంది.అందులో నూతన వధూవరులున్నారు వీటన్నిటికన్నా ముందు సాగుతున్న ఒక టాపులేని మినీవ్యాను జనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది. శ్రవణానందంగా సినీగీతాలను అలవోకగా ఎలక్ట్రిక్ మేండలిన్ వాద్యంపై పలికిస్తున్న ఒక ఎనిమిదేళ్ల పిల్లాడిని వింతగా చూస్తున్నారు జనం.వ్యానులో నిలబడి,మెడలో తగిలించుకొన్న మేండొలిన్ పై ఆ పిల్లవాడి చేతివేళ్లు వేగంగా కదులుతూ, అందరికీ తెలిసిన హుషారైన కొత్త సినిమా పాటల్ని యధాతథంగా వినిపిస్తున్నాయి.ఆ పిల్లవాడు,భవిషత్తులో సంగీత ప్రపంచంలో ఒక చరిత్ర సృష్టించబోతున్నాడని అక్కడ ఎవరికీ తెలియదు.అతను మదరాసు వెళ్లి ఉండకపోతే,నేర్చుకొన్న కొద్ది సంగీతం మరచిపోయి,ఇప్పటికీ అలాగే పెళ్లి ఊరేగింపులలో సినిమా పాటలకే పరిమితమయేవాడేమో! ఆ పిల్లవాడెవరో మీరు ఈ పాటికి ఊహించే ఉంటారు.'పద్మశ్రీ' (ఉప్పలపు) మాండొలిన్ శ్రీనివాస్.అతని తండ్రి సత్యనారాయణ గారు, గురువు సుబ్బరాజు గారు చిరంజీవి శ్రీనివాస్ లోని ప్రతిభను చూసి, అతనిని గొప్ప సంగీత విద్వాంసుణ్ణి చేయాలనే పట్టుదలతో, మదరాసు తీసుకువెళ్ళారు.ఆర్థికంగా చాలా సామాన్యులు కావటంచేత,అక్కడ వారెన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. శ్రీనివాస్ తనకు లభించిన ప్రతి కచేరీనీ ఒక సువర్ణావకాశంగా మలచుకొని, పెద్ద విద్వాంసులనాశ్రయించి, విద్యను పెంచుకున్నాడు.ఏకసంథాగ్రాహి కావటంచేత, అనితరసాధ్యమైన విద్వత్తు అతనిని వరించింది.అనతి కాలంలోనే శ్రీనివాస్ పేరు దేశమంతా మారుమ్రోగిపోయింది. అది 1983 వ సంవత్సరం. పాలకొల్లు పట్టణంలోని ఒక సంగీత సభవారు,జగద్విఖ్యాతిగాంచిన తమ ఊరి ఆణిముత్యం శ్రీనివాస్ ను 'మేండొలిన్ సామ్రాట్' బిరుదుతో సత్కరించ దలిచి, మదరాసు వెళ్లి,శ్రీనివాస్ ను కలిశారు.14 ఏళ్లకే,రోజూ కచేరీలతో ఖాళీ లేకుండా ఉన్నాడు చిరంజీవి శ్రీనివాస్.ఎలాగో ఫిబ్రవరి 6వ తేదీని ఖరారు చేసుకున్నారు. ఆరోజు రానేవచ్చింది..జనంతో హాలు కిటకిటలాడింది పాలకొల్లులో.ఆ సభవారు రాష్ట్రస్థాయిలో ఏటా నిర్వహించే పోటీలలో ప్రథమ బహుమతి అందుకొన్న నేను, ఆనాటి కార్యక్రమానికి ప్రత్యక్ష సాక్షిని.సన్మానానంతరం,శ్రీనివాస్ కచేరీ ప్రారంభం అయింది.విలంబగతిలో కాంభోజి అటతాళ వర్ణం ప్రారంభించి,అనుభవజ్ఞులైన సహకారవాద్య విద్వాంసుల అనుసరణతో,గమక ప్రధానంగా పూర్వ,ఉత్తరాంగాలను,రెండు కాలాలలోనూ హృద్యంగా పలికించాడు.అక్కడి శ్రోతలనుండి పెద్ద స్పందన రాలేదు.మరొక అంశం తరువాత, ప్రధాన రాగాలాపన ప్రారంభించాడు శ్రీనివాస్.సభలో రణగొణధ్వనులు ప్రారంభమయ్యాయి.వేదికపై కళాకారులు తమ ప్రదర్శనపై ఏకాగ్రత కోల్పోతున్నారు.సినిమా పాటలు వాయించడం మానేశానని చెప్పినా,శ్రీనివాస్ ను అతి చిన్నతనం నుండీ ఎరిగిన సభానిర్వాహకుడు చనువుతో వత్తిడి చేశాడు ఆ పాట వాయించమని. .మరిన్ని సినిమా పాటలు జనం అడిగే లోపే, మంగళంతో కచేరీ ముగించాడు

# ట్రెండ్‌కు తగ్గట్టు నేతన్నలకు శిక్షణ..





**మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన మంగళగిరి వీవర్ శాలతో వందలాది మందికి లబ్ధి-చేనేతల అభివృద్ధికి కట్టుబడిన ఉన్న సీఎం చంద్రబాబు-త్వరలో విజయవాడ తరహా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు-ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుతో చేనేతలకు పూర్వ వైభవం మంత్రి సవిత**

**అమరావతి , సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** చేనేత కార్మికులకు ట్రెండ్‌కు తగ్గట్టు శిక్షణిచ్చి... చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదు పాయం కల్పించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. గురువారం ఆమె మంగళగిరి ఆటోనగర్ లో ఉన్న వీవర్ శాలను సందర్శించారు. మగ్గాలు ఏర్పాటు, స్టోర్ రూమ్, క్వాలిటీ కంట్రోల్ రూమ్, సేల్స్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. 20 స్టాండ్ లూమ్స్, జాక్ మిషన్ల పనితీరును తిలకించారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్ శాల ఎంతో మందికి శిక్షణివ్వడంతో పాటు స్వయం ఉపాధి కల్పిస్తోందన్నారు. వందలాది కుటుంబాలు వీవర్ శాల ద్వారా ఉపాధి పొందుతున్నాయని, ఇది ఎంతో ఆనందకర విషయమని అన్నారు. వీవర్ శాలలో పనిచేస్తూనే, ఇళ్ల దగ్గర సొంతంగానూ మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చేనేతలను అన్ని విధాలా అభివృద్ధి పరచడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. నేతన్నల అభ్యున్నతికి 2014-19 మధ్య అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో ట్రెండ్ కు తగ్గట్లు కొత్త డిజైన్లపై శిక్షణివ్వడమే కాకుండా ఉత్పత్తయిన దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. రాబోయే దసరా పండగను దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల అమ్మకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చేనేత కార్మికుల నష్టాలపై నివేదికలు తెప్పించామని, నష్టపరిహారం కూడా అందజేస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇల్లు మునిగిపోయిన చేనేత కార్మికులకు రూ.25 వేల నష్టపరిహారంతో నూలు కోసం అదనంగా రూ.5 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడిం చారు. చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. అన్ని విధాలా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**మంత్రి లోకేశ్ పై చేనేత కార్మికులు ప్రశంసలు:** అంతకుముందు మంత్రి సవిత...వీవర్ శాలలో పనిచేస్తున్న మహిళలను, కార్మికలతో ముచ్చటించారు. తమకు రోజుకు రూ.500ల వరకు కిట్టుబాటు అవుతోందని, ఇదే కాకుండా ఇంటి దగ్గర కూడా సొంతంగా పనిచేస్తూ ఆర్థికంగా బలోపేతమవు తున్నామని మహిళలు తెలిపారు. మంత్రి లోకేశ్ సౌజన్యంతో తమకు జాక్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారన్నారు. ఆర్డర్లు కూడా తెప్పించి ఇస్తున్నారని, దీనివల్ల తాము ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతోందని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, మంగళగిరి నియోజక వర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ట్రెండ్ కు తగ్గట్లు శిక్షణ.. మార్కెటింగ్ సదుపాయం**

అంతకుముందు మంత్రి సవిత ...విజయవాడ నగరంలోని మాచవరం వీవర్స్ సర్వీస్ సెంటర్ ను సందర్శించారు. ఆ కేంద్ర డీడీ అనిల్ సాహు ...వీవర్ సెంటర్లో చేపడుతున్న కార్యక్రమాల వివరాలను మంత్రికి వివరించారు. సెంటర్లో శిక్షణ పొందుతున్నవిద్యార్థులు, చేనేత కార్మికులతో మంత్రి మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చేనేతలు అన్ని రకాలుగా నష్టపోయారన్నారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన నాటినుంచి చేనేతలకు స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. మారుతున్న కాలానుగుణంగా చేనేత కార్మికులకు వస్త్రాల తయారీలో శిక్షణిస్తున్నట్లు తెలిపారు. కొత్త డిజైన్ల తయారీలో శిక్షణివ్వడంతో పాటు రంగుల అద్దకంపైనా నిపుణులైన శిక్షకులతో శిక్షనిస్తున్నామన్నారు.

కేవలం శిక్షనతోనే సరిపెట్టకుండా తయారైన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. వీవర్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆరు వేల మందికి శిక్షణిచ్చామన్నారు. 5,302 నూతన డిజైన్లను రూపొందించి సర్వీస్ సెంటర్ లో శిక్షణ అందజేస్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 375 శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని, వాటి ద్వారా బ్యాచ్ కు 20 మంది శిక్షణివ్వ,న్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, వీవర్స్ సర్వీసు సెంటర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడుతహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



**పెదకూరపాడు, సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు నియోజకవర్గంలో చుక్కల భూములు, అసైన్మెంట్ భూములు వివరాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ కుమోదిని సింగ్ గురువారం రీ వెరిఫికేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూచుక్కల భూములు,అసైన్మెంట్ భూములు వివరాలను రియల్ ఫికేషన్ చేశామని తెలిపారు.వారి వెంట డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాసరావు, సబ్ రిజిస్టర్ అధికారి వెంకటేశ్వరరావు, పెదకూరపాడు తహసిల్దార్ దానియేలు, డిప్యూటీ తాసిల్దార్ నిర్మల కృష్ణ, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం రైతుల ఖాతాలో జమ చేయాలి



**పెదకూరపాడు, సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** అన్నదాత సుఖీభవ పథకం కింద కూటమి ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు ఆధ్వర్యంలో పెదకూరపాడు తహసిల్దార్ దానియేలు కు వినతిపత్రం గురువారం అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, పెదకూరపాడు మండలాల్లోని పత్తి రైతులు, అపరాలు, ఇతర పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్టుబడి సహాయం వెంటనే అందిస్తే రైతులకు మేలు జరుగుతున్నారు.వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మంచి పరిణామం కానీ ఆ సాయాన్ని కనీసం 20 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు ఎస్ వెంకటేశ్వర్లు, ఎం నరసింహారావు, పి వెంకట్రావు, సురేష్, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కమ్యూనిస్ట్ కార్యకర్త మురళి కన్నుమూత



**విజయవాడ , సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** సీనియర్ కమ్యూనిస్ట్ కార్యకర్త కేమిశెట్టి మురళి (70) గురువారం ఉదయం గురునానక్ కాలనీలో కన్నుమూశారు. ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులు తమ్మిన పోతరాజు, కాగితాల కృష్ణ మూర్తి, లంకా గోవింరాజులు లాంటి పలువురు నాయకులకు సన్నిహితంగా మెలిగిన మురళి సిపిఐ నగర సమితి కార్యాలయంగా పామీదత్ భవన్ వున్నపుడు రెండు దశాబ్దాలు పైబడి ఆఫీస్ కార్యదర్శిగా ఎవరు వున్నా వారికి చేదోడుగా నిలిచి అందరికి ఆప్తుడుగా మెలిగాడు. జై ఆంధ్ర ఉద్యమ కాలం 1972లో అలంకార్‌టాకీస్ దగ్గర జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పుడు సిపిఐ కృష్ణాజిల్లా నాయకులు జె. ఎస్. ఆర్. ఆంజనేయ శాస్త్రి, వారి సతీమణి, మహిళా నాయకురాలు శ్రీమతి సుందరమ్మ స్వయంగా సేవలు చేసారు. వారికీ, రైతు నాయకులూ కొల్లి నాగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ గార్లకు మురళి సన్నిహితుడు. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రముఖ కమ్యూనిస్ట్ పొట్లూరి రాఘవేంద్ర రావు ఆఫీస్ పనులు చూస్తున్నాడు. అనారోగ్యం అని గానీ, ఎన్ని ఆర్థిక బాధలు వున్నా గానీ సిపిఐ నిర్వహించే ప్రతి కార్యక్రమానికి మురళి హాజరు అయ్యేవాడని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కృష్ణ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి పసుపులేటి వెంకయ్య, రాష్ట్ర నాయకులు జెల్లి విల్సన్, శ్రీమతి అక్కినేని వనజ నివాళులు అర్పించారు. తెలంగాణ సిపిఐ నాయకురాలు శ్రీమతి పశ్య పద్మ, భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగితాల రాజశేఖర్, నగర నాయకులు పరుచూరి అజయ్, మోతుకూరి వెంకటేశ్వర రావు, అరుణ్, ఇస్కఫ్ గుంటూరు జిల్లా నాయకులు బొల్లిముంత కృష్ణ, గోలి సీతారామయ్య, ప్రస్తుతం అమెరికాలో వున్న పొట్లూరి రాఘవేంద్ర రావు, సుంకర శంకర్ రావు, దోనేపూడి సూరిబాబు, గురునానక్ కాలనీలోని కృష్ణవేణి అపార్ట్మెంట్ లోని శ్రీమతి శ్రీపతి పద్మావతి, వెలిదండ్ల హనుమంతరాయ గ్రంధాలయ కమిటీ సభ్యులు ఆర్. వి. సత్యనారాయణ రాజు, ఇస్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆజాం తదితరులుమురళి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

**టి. లక్ష్మీనారాయణ సంతాపం :** మురళి ఈ మధ్య కాలంలోనే ఒక పంక్షన్ లో కలిశాడు. ఎప్పటిలాగే దగ్గరికి వచ్చి చాలా హుషారుగా పలకరించాడు. మురళి మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించింది. కమ్యూనిస్టు పార్టీ పట్ల అచంచల విశ్వాసం ఉన్న కార్యకర్త. కమ్యూనిస్టు ఉద్యమ నాయకుల పట్ల అమితమైన గౌరవం. కల్మషం లేని నిజమైన ఆప్యాయతను కనబరిచేవాడు. నేను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కాలం నుంచి పరిచయం. అమాయకంగా కనిపించే మురళి పట్ల నాకు ఒకరకమైన అభిమానం. మురళి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. ఆ కామ్రేడ్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను.

## తిరుమల లడ్డూ ప్రసాదంలో ఆవు నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును కల్తీ



**విజయవాడ , సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** తిరుమల లడ్డూ ప్రసాదంలో ఆవు నెయ్యి కి బదులుగా జంతువుల కొవ్వు ను కల్తీ చేసిన అప్పటి జగన్ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఈ.ఒలను వెంటనే అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పురి శ్రీనివాసరావు సిఎం చం ద్రబా బు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాసిన లేఖ లో డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవ స్థానం సభ్యులుగా సిబిఐ కేసులు లలో ముద్దాయిలకు, ఎర్రచందనం దొంగల కు, క్రిమినల్ కేసులు ఉన్న వారికి, అత్యంత అవినీతి పరులకు అవకా శం ఇచ్చారు అని, శ్రీవారి ఆలయంలో సభ్యులుగా భక్తులు కు అన్యా యం జరిగిందని, అందువల్లే ఇలాంటి అక్రమాలకు పాల్పడిన అధికారు లపై, బోర్డు మీద చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశా రు. కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్రలు చేశారని, విచారణ జరిపి దొంగల ను అరెస్ట్ చేయాలి అని విజ్ఞప్తి చేశా రు. హిందూ మతం మీద జగన్ అనేక కుట్రలు చేశారు అని పేర్కొన్నారు.

# ‘నిగమ’ సేవలు భేష్

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ , సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** వరదబాధితులకు ఆరు వస్తువులతో కూడిన కిట్లను అందజేసిన నిగమ ఫౌండేషన్ సేవలను రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత కొనియాడారు. నగరంలోని భవానీ ఘాట్ స్వాతి సెంటర్ లో వరద బాధితులకు మంత్రి కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు పది రోజుల పాటు రేయింబవళ్ళు కష్టపడి విజయవాడ వరద బాధితులను ఆదుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు స్ఫూర్తితో పలు స్వచ్ఛంధ సంస్థలు కూడా వరద బాధితులకు అండగా నిలిచారన్నారు. అనంతపురానికి చెందిన నిగమ ఫౌండేషన్ రూ.650 విలువ కలిగిన కిట్లను 1200 కుటుంబాలకు అందజేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఒక్కో కిట్ లో స్టీల్ ప్లేట్, బౌల్, దుప్పటి, టవల్..ఇలా ఆరు రకాల వస్తువులను ఉన్నాయన్నారు. రూ.5 లక్షల విలువైన కిట్లను వరద బాధితులకు అందజేసిన నిగమ ఫౌండేషన్ నిర్వహాకుడు సమీర్ కుమార్ ను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపాలన, రాష్ట్ర పరిస్థితిని గురించి పూణేలోని తెలుగువారి ఆరా వివరించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ , సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** మహారాష్ట్రలోని పూనే ప్రాంతంలో ఉన్న తెలుగు ప్రజలు ఆంధ్ర ప్రదేశ్లోని స్థితిగతుల గురించి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ను అడిగి తెల్సు కున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గద్దె రామమోహన్ వారికి వివరించారు. గురువారం ఉదయం పూనే నగరంలోనీ ఒక వాకింగ్ గ్రౌండ్ లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వాకింగ్ చేస్తున్న సమయంలో అక్కడి తెలుగు వారు ఆయన్ను గుర్తుపట్టి పలు విషయాలపై ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ తో మాట్లాడారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో జరిగిన విధ్వంస పాలన గురించి తెల్సుకుని తాము చాలా భయపడిపోయామని పూనేలోని తెలుగు వారు చెప్పారు. చెత్తపై కూడా పన్ను వసూలు చేశారని తాము తెల్సుకున్నామని అన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం,బీజేపీ, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం విజయం సాధించడంతో రాష్ట్రంలో మళ్ళీ అభివృద్ధి మొదలైందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారికి చెప్పారు. కృష్ణానది. బుడమేరు వరదల కారణంగా అక్కడి స్థితి గతులను తాము ప్రసార మాధ్యమాల ద్వారా తెల్చుకున్నామని, వరదల సమ యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పది రోజుల పాటు ఇంటికి కూడా వెళ్ళకుండా ప్రజలు ధైర్యం కల్పించిన తీరు తాము మీడియా ద్వారా, కొందరికి ఫోన్లు చేసి తెలుసు కున్నమని వారు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోనే ఉండి వరదల గురించి, బాధితులకు అందాల్సిన సహాయ కార్యక్రమాల గురించి అధికారులతో నిత్యం సమీక్షలు చేశారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారికి తెలియజేశారు. రాజధాని అమరావతి నిర్మాణం, అక్కడ జరుగుతున్న పనుల గురించి పూనేలోని తెలుగు వారు ఆరా తీశారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారికి విపులంగా వివరించారు. వాకింగ్ కు వచ్చిన 100 మందిలో 50 వరకు తెలుగువారే ఉన్నారని గద్దె తెలిపారు.

## పల్నాడు క్రీడాకారులు జాతీయస్థాయిలో ఎదగాలి

### హెచ్ఎం వెంకటరమణ





**పెదకూరపాడు సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు మండలం సంబంధించి మండల స్థాయి క్రీడా పోటీలు సెలక్షన్స్ పెదకూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జి .ఆర్ .సి కె స్కూల్ నందు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దకూరపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం క్రీడాకారులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పల్నాడు ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఎదగాలని అంతేకాకుండా మంచి క్రమశిక్షణ ఏ క్రీడాకారుకైతే ఉంటుందో వారు అన్ని రంగాల్లో రాణిస్తారని ఆయన తెలియజేశారు. జి ఆర్ సి కె డైరెక్టర్ రాము మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగా దోహదపడతాయని అటువంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు, చివరగా పెదకూరపాడు నియోజకవర్గ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగరాజు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు అచ్చంపేట కోసూరులో పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో, మేడం సాంబశివరావు వ్యాయామ ఉపాధ్యాయులు అరుణశ్రీ, ఎర్రాకులపూర్ణ,ఎం అజయ్, జి ఆర్ సి కె పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు.

## భీమవరంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం

BAJAJ | Allianz
General Insurance Co. Ltd.

**భీమవరం, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో దాని కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మరియు మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో భీమవరం ప్రజలకు వినూత్న ప్రోడక్టులు మరియు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి అమితేష్ ఆనంద్‌చెప్పారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగపడుతుందన్నారు.

బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లోని టౌన్ హాల్ రోడ్డు దరి మూడోవ అంతస్తు డోర్ నం-23-4-70/3 లో ఏర్పాటు చేశామని. నగరంలోని ప్రజలు ఇన్సూరెన్స్ అవసరాలకు తమ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.


**PRASAD V. POTLURI SIDDHARTHA INSTITUTE OF TECHNOLOGY (AUTONOMOUS)**
Kanuru, VIJAYAWADA – 7 Ph: (0866) 2581699, 2583037
Autonomous - Affiliated to JNTUK, KAKINADA.
Accredited by NAAC-Approved by AICTE-Estd.1998. AN ISO 9001:2015 Certified Institution
Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10

**B.TECH. SPOT ADMISSIONS**
**AT 10.30 AM ON 21.09.2024**

Vacant seats in 1st B.Tech., after internal sliding, will be filled by the college at **10.30 AM on 21.09.2024** in the College premises through Spot Admission process as per the guidelines of APSCHE. Candidates have to be present with all the Original Certificates, APEAPCET-2024 Rank Card, Hall Ticket along with an amount of Rs.1,05,000/- towards payment of tuition fee. In addition, processing fee is to be paid as prescribed by APSCHE.

Note: (1) As per prescribed rules, vacancies will first be offered to internal candidates and resultant vacancies will be filled through **"Spot Admissions"**. 2) If the candidates are not available in the specified category, the seats will be offered to other category as per rules. (3) Students who got admission in other Colleges are not eligible. (4) As per the guidelines, the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement.(5) Final list of vacancies and category details will be placed in college website: **www.pvpsiddhartha.ac.in.**

Vijayawada,
Dt. 20-09-2024

**Sd/- Dr. K.SIVAJI BABU**
**Principal**

## క్లెయిమ్‌ల పరిష్కారం వేగవంతం

**- ఇప్పటికే రూ. 27.93 కోట్ల విలువైన 4,500 క్లెయిమ్‌ల పరిష్కారం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

**విజయవాడ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :**భారీ వర్షాలు, వరదలతో నష్ట పోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకా ణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని.. ఇప్పటికే రూ. 27.93 కోట్ల విలువైన 4,500 క్లెయిమ్‌ల పరిష్కారం జరిగినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన గురువారం తెలిపారు.విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బీమా ఫెసిలిటేషన్ కేంద్రంలో రూ. 79.86 కోట్ల విలువైన 10,130 మోటారు వాహనాల క్లెయిమ్‌లు రిజిస్టర్ కాగా వీటిలో 38.54 శాతం అంటే 3,904 క్లెయిమ్‌లు (రూ. 13.50 కోట్లు) సెటిల్‌మెంట్ అయినట్లు తెలిపారు. అదేవిధంగా రూ. 175.54 కోట్ల విలువైన 1,593 నాన్ మోటారు క్లెయిమ్‌లు రిజిస్టర్ కాగా వీటిలో 37.41 శాతం అంటే 596 క్లెయిమ్‌లు (రూ. 14.43 కోట్లు) సెటిల్‌మెంట్ అయినట్లు పేర్కొన్నారు. మోటార్, నాన్ మోటార్ మొత్తంమీద రూ. 255.4 కోట్ల విలువైన 11,723 క్లెయిమ్‌లు రిజిస్టర్ కాగా వీటిలో 38.39 శాతం అంటే 4,500 క్లెయిమ్‌లు (రూ. 27.93 కోట్లు) సెటిల్‌మెంట్ అయినట్లు వివరించారు. క్లెయిమ్‌ల పరిష్కారంపై గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టిసారించారని.. నిరంతర పర్యవేక్షణతో క్లెయిమ్‌ల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.అదే విధంగా ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, ఏసీ మెకానిక్ తదితర సేవలు పొందేందుకు 57,979 మంది అర్బన్ కంపెనీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని.. ఇప్పటివరకు నికరంగా మొత్తం 4,415 సర్వీస్ రిక్వెస్టులు నమోదయ్యాయని.. వీటిలో 95.7 శాతం మేర విజ్ఞప్తులకు సేవలందించడం పూర్తయిందని కలెక్టర్ వివరించారు.

## మాజీమంత్రి ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్ పతి శ్రీహరిబాబు



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):**పట్టణ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా పతి శ్రీహరిబాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో అనంతపురం జిల్లాలో అదనపు కమిషనర్ గా పనిచేస్తూ చిలకలూరిపేట కు బదిలీ అయ్యారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాజి మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని వారి స్వగృహం నందు పుష్పగుచ్ఛంతో
మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫాని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, షేక్ అజారుద్దీన్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రజాపాలనలో... కోటి ఆశలు.. కొండంత భరోసా ప్రగతి పథం..

**సకల జనహితం ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన**
**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 19 (ఆంధ్ర పత్రిక):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్నన లు పొందిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అగాథంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ప్రయత్నం చేస్తూనే, సామాన్యులు, బాధితులకు ఉపశమనం కలిగించడానికి కూటమి ప్రభుత్వం తొలి 100 రోజుల్లో గట్టి ప్రయత్నం చేసిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో అనూహ్య రీతిలో గ్రాండ్ విక్టరీ కొట్టిన కూటమి సర్కార్.. తమ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తోందని వెల్లడించారు. ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన.. 100 రోజుల కాలం స్వల్ప వ్యవధే అయి నా కొన్ని ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ఈ కొద్దిరోజుల్లోనే ఈ ప్రభుత్వం చేపట్టిందని బాలాజి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల పింఛన్లు రూ. వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే మొదటి నెల లోనే ఆ పిం ఛన్లను ఒకేసారి రూ.వెయ్యి పెంచి రూ. నాలుగు వేలు చేశారని, .దీంతో మూడు నెలల బకాయి కలిపి పేదలకు రూ. ఏడు వేలు ఒకే సారి ఇచ్చారని వెల్లడించారు. . ప్రభుత్వ ఉద్యోగులకు కూడా చాలాకాలం తర్వాత మొదటి తేదీనే జీతాలు అందడం మొద లైందని, వైసీపీ హయాంలో మొదటి రెండు వారాల్లో ఏ రోజున జీతం చేతికి వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. . అధికారంలోకి వచ్చిన రెండో నెలలో కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునర్ ప్రారంభించడం సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు నింపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రతిష్ఠాత్మక అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు ఊపిరి పోయగలిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కావ డానికి రూ. పన్నెండు వేల కోట్లు ఇవ్వడానికి కూడా కేంద్రం అంగీకరించిందన్నారు. ఉచిత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచారని వెల్లడించారు. విజయవాడ వరదల్లో ప్రభుత్వం బాధితులకు గట్టి ఆసరాగా నిలిచిందన్నారు. సంక్షోభాల్లో రెట్టింపు శక్తితో పనిచేసే చంద్రబాబు ఈ వరదల్లో సర్వం తానై పనిచేశారన్నారు. .100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందిందని పేర్కొన్నారు.

## ప్రీ స్కూల్ పిల్లలకి పాటలు పోటీలు
## సూపర్వైజర్ ముని



**పెదకూరపాడు, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** స్థానిక పెదకూరపాడు లోని జెబీ పాఠశాలలో పౌష్టికాహార మహోత్స వంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకి క్రీడా పోటీలు నిర్వహించారు ఈ సంద ర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూపర్వైజర్ ముని మాట్లాడుతూ బలవ ంతమైన ఆహారం అందించే ఏకైక ప్రదేశం అంగన్వాడీ అని పోషకా హారంతో పాటు పిల్లలకి ఆటపాటలు చదువును కూడా అందిస్తున్నామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మహాకవి, పద్మ భూషణ్ డా. బోయి భీమన్న
# 113వ జయంతి ఉత్సవం





**రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కన్నులపండుగగా వేడుకలు- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు -ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**విజయవాడ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :**తెలుగు జాతి గొప్పదనాన్ని, తెలుగు సాహితీ సౌరభాన్ని ప్రజలం దరికీ అందించిన మహాకవి, పద్మ భూషణ్ డాక్టర్ బోయి భీమన్న అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొ న్నారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజ యవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మహాకవి, పద్మ భూషణ్ డా. బోయి భీమన్న 113వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అయింది. ప్రముఖ చిత్రకా రులు, భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు మల్లికార్జున రావు అందించిన బొమ్మ కావ్య చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు.. అనంతరం బోయి భీమన్న సతీమణి, సుప్రసిద్ధ కవయిత్రి హైమావతిని శాలువాతో సత్కరించారు.. బోయి భీమన్న పురస్కార గ్రహీత- 2024 మొవ్వ వృషాద్రిపతిని శాలువాతో సత్కరించి, రూ. 2 లక్షలు నగదు పురస్కారాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాహిత్యాన్ని వేదికగా చేసుకుని కుల నిర్మూలనని చీల్చి చెండాడిన వ్యక్తి కీర్తి శేషులు బోయి భీమన్న అని తెలిపారు..కుల, మత, వర్గ విభేద రహితమైన భారత జాతి ఆవిర్భవించాలనేదే తన ధ్యేయం అంటూ ప్రకటించి తన దశబ్దాల సాహిత్యాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి భీమన్న అని కొనియాడారు. గంగిగోవు పాలు గరిటెడు అయిన చాలు అన్నట్లుగా ఒక చక్కటి సాహిత్య కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.. రాష్ట్రాన్ని కళా సాంస్కృతిక వైభవాన్ని సుసంపన్నం చేసిన లబ్ద ప్రతిష్టులను స్మరించుకోవడం, సజీవంగా ఉన్న వారిని గౌరవించుకోవడం మన కర్తవ్యమని ఆయన అన్నారు.. తెలుగు భాష గొప్పదనాన్ని, ఆంధ్ర సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్న సదుద్దేశంతో చేసే కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల న్నారు. జాతీయ వాదం తో పాటు దళిత వాదాన్ని కూడా సమ్మిళితం చేసిన మహోన్నత వ్యక్తి బోయి భీమన్న అని మంత్రి అన్నారు.. తన సాహిత్యం ప్రజలను రంజింప చేయడమే కాకుండా ఆలోచింప జేస్తుందన్నారు.. సామాజిక చైతన్యంతో రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప వ్యక్తి, కవి బోయి భీమన్న అని మంత్రి అన్నారు.. అంబేద్కరుడా అనే పాట దళిత జాతీయ గీతంగా నిలిచి వాడవాడల్లో వినిపించింది అన్నారు. ఆయన సాధించిన ప్రగతి, సాహితీ పరంగా చూపించిన చొరవ ఈ రాష్ట్రాన్ని కేవలం ఆంధ్ర మహాసభ అనే ప్రాంతం నుంచి దళిత మహాసభ వైపుకు నడిపించిన విధానాన్ని మంత్రి కొనియాడారు. పాలేరు నుంచి పద్మశ్రీ వరకు బోయి భీమన్న అని బోయి హైమావతి రాసిన కథనం సజీవంగా నిలిచిందన్నారు.. రాగవాశిష్టం అనే నవల అరుంధతి వశిష్ఠుల పరిణయ గాథ అని, సున్నిత ప్రేమ భావాన్ని నడిపించడలో, పెంచండంలో బోయి భీమన్న ప్రత్యేకంగా నిలిచిందన్నారు. అంబేద్కర్ భావజాలానికి సాహిత్య ప్రతిఫలమే బోయి భీమన్న సాహిత్యం అన్నారు.. అంబేద్కర్ భావజాలాన్ని సాహిత్య రూపంలో తీసుకొచ్చిన బోయి భీమన్న ప్రాతస్మరణీయులు, చిరస్మరణీయులని మంత్రి తెలిపారు. దళిత వర్గాలకే సముచిత స్థానం కల్పించాలన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కార్యక్రమం నిర్వహించిందన్నారు. తన సాహిత్యం ద్వారా దళిత ఉద్యమ నేతగా భీమన్న ఎదిగారని వివరించారు. దళిత వర్గాలకు సముచిత స్థానం కల్పించాలన్న సదుద్దేశంతో సాహితీ ప్రక్రియను కొనసాగించారన్నారు.. లలితమైన విధానంలో సున్నితత్వ భావాన్ని స్ఫురింప జేశారన్నారు. బోయి భీమన్న రాసిన పాలేరు అనే నాటకం ఆనాటి సమాజంలోని ప్రజలను ప్రభావితం చేసింది అన్నారు. పలువురు విద్యాధికులు కావడానికి, సమాజంలో ఐఏఎస్లుగా ఎదగడానికి ప్రేరణగా నిలిచిందన్నారు..

ఆంధ్ర మహాసభలను దళిత ఉద్యమం వైపు నడిపించిన కీర్తి బోయి భీమన్నకి దక్కుతుందన్నారు..తన రచనలతో అణగారిన సమాజాన్ని ప్రేరేపించిన సమరసతా సాహిత్య సిద్ధాంతకర్త బోయి భీమన్న అన్నారు. భీమన్న అవిశ్రాంత సాహితీ సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు, మరెన్నో గౌరవ సత్కారాలు, పదుల సంఖ్యలో అవార్డులు వరించాయన్నారు. కళా ప్రపూర్ణ, కేంద్ర సాహిత్య అకాడమీ, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు ఆయన ఘన కీర్తికి తక్కువే అన్నారు. పద్యం, గద్యం, గేయం, నాటకం, నాటిక, వచన కవిత వంటి పలుసాహితీ ప్రక్రియల్లో 70కి పైగా రచనలను వెలువరించిన భీమన్న భావం సున్నితం! భాష సుందరం! అన్నారు.. సాహిత్యంలో భీమన్న సృష్టించిన ఒరవడి అద్వితీయం, అజరా మరం అని మంత్రి కొనియాడారు.. ఆయన రచనలన్నింటిలోనూ అంతర్లీన ంగా ఉన్న విషయం ఒక్కటే"భారతజాతి ఏకత్వం"అని తెలిపారు. కార్యక్ర మంలో బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, బోయ భీమన్న మేనకోడలు మధుగీత, బోయి భీమన్న పురస్కార గ్రహీత -2024 సుప్రసిద్ధ సాహితీ కారులు, నాటకరంగ ప్రముఖులు మొవ్వ వృషాద్రిపతి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. శ్రీనివాస్, సహాయ సంచాలకులు పెంచలయ్య, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## పరీక్షకు హాజరు కానున్న 136 మంది అభ్యర్థులు: డిఆర్వో వి. శ్రీనివాసరావు



**విజయవాడ , సెప్టెంబర్19 (ఆంధ్రపత్రిక):** ఈనెల 20వ తేది శుక్రవారం నుండి 22వ తేదీ వరకు తిరిగి 28, 29 తేదీలలో ఐదు రోజుల పాటు నిర్వహించే యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన ఏర్పాట్లను సరిచూ సుకోవాలని డిఆర్వో వి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. యుపి ఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో వి. శ్రీనివాసరావు నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావే శం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్వో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని మాచ వరం ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 20,21,22 తేదీలు మరియు 28,29 తేదీలలో ఐదురోజుల పాటు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 136 మంది అభ్యర్థు లు హాజరు కానున్నారన్నారు. ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్ఐ పరీక్షను, 21వ తేది శనివారం ఉద యం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 21వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 22వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 22వ తేదీ పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 28వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యా హ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వే జ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 29వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు ఏడుగురు ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఒక విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగింద న్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రం లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, విధ్యుత్ కు ఎటువం టి అంతరాయం లేకుండా చర్యలు ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆయా రూట్లలో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్వో వి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.

పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్త లు విధి విధానాలపై జిల్లా రెవెన్యూ అధికారి, పరీక్షల కస్టోడి యన్ అధికారి డిఆర్వో వి. శ్రీనివాసరావు అవగాహన కల్పిం చారు.సమావేశంలో యుపి ఎస్సి జాయింట్ సెక్రటరీ సంతోష్ అజ్మీరా, అండర్ సెక్రటరీ సుశీల్ కుమార్, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. భాగ్యలక్ష్మి, లెక్చరర్. తుంబురు ఆర్యపతి, అసిస్టెంట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఖజానలో నిధులు సరిగ్గా లేవు




**కలిదిండి ,సెప్టెంబర్ 19 ( ఆంధ్రపత్రిక ):**ఏలూరుజిల్లా కలిదిండి మండలం కలిదిండి మార్కెట్ యార్డ్ నందు మండల రైతుల సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ , మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు మరియు NDA నాయకులు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గత పాలకుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఖజాన లో నిధులు సరిగ్గా లేవు ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో హామీలు నిలబెట్టుకోవటమే కష్టంగా వుంది. ఈ మధ్య వచ్చిన వరదల కారణంగా కృష్ణ నాది ఉధృతి వల్ల అనేక ఏరులు పొంగి అనేక రకాలుగా నష్టం వచ్చింది ఏరులు అన్ని కలిసి సముద్రంలో కలవాలంటే వున్న ఏకైక మార్గం ఉప్పుటేరు. ఈ ఉప్పుటేరు లో కిక్కిసు, గుర్రపుడెక్క వల్ల నీటి పారుదల వేగం తగ్గటం కారణంగా గ్రామాలు అన్ని ముంపుకు గురవ్వుతున్నాయి. ఉప్పుటేరును ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తేనే ఇలాంటి ముంపులు మనకు వుండవు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు వున్న పరిస్థితుల్లో ఉప్పుటేరును శుభ్రం చెయ్యటం కష్టం కాబట్టి ఇటీవల మన చేపల రైతులు అందరూ గురువాయిపాలెం నుంచి పెద్దలంక వరకు వున్నా ప్రధాన రహ దారి ని మనం ఎలా చేసుకున్నామొ అలానే రైతులు అందరూ కలిసి కొంత డబ్బు సమకూర్చుకుని ప్రోక్లైన్ తో కిక్కిసు మరియు గుర్రపుడెక్క లను తొలగించటానికి పంటెలను కంటే బావుంటుంది కావున అందరూ సహకరించాలని అని కోరారు. అలానే ప్రభుత్వాన్ని అధికారుల నుంచి అనుమతి పత్రం తీసుకుని ఇలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాను అని అన్నారు. అలానే ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమణలకు గురైన ఏరులను తొందరలోనే తొలిగిస్తాం అని చెప్పారు కావున మన వంతు సాయం మనం అందించి ఏరులకు అనుకుని వున్నా గ్రామాలను కాపాడదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని ) ఎన్డీఏ కూటమి సభ్యులు, కార్యకర్తలు రైతులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్

**- విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు- ఈ నెల 20వ తేదీ నుంచి వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

**విజయవాడ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :**భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బ్యాకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ నెల 20వ తేదీ శుక్రవారం నుంచి ఈ కేంద్రం ద్వారా సేవలు పొందొచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం నుంచి ఫెసిలిటేషన్ కేంద్రం సేవలందిస్తుందని.. ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు, అక్కడికక్కడే దరఖాస్తుల పరిష్కారంతో పాటు సమర్థవం తమైన ఫాలో-అప్ కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ బ్యాంకుల ప్రతినిధులు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని.. రుణాల రీషెడ్యూల్, వినియోగ రుణాలు, మూలధన రుణాలు వంటి సేవ లు వీరిద్వారా పొందొచ్చని వివరించారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా దరఖాస్తు ప్రక్రియతో పాటు సేవలు పొందే ప్రక్రియను సులభతరం చేసేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముంపు బాధితులు తమ పరిధిలోని బ్యాంకులు లేదా ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా సేవలు పొందొచ్చని కలెక్టర్ సృజన తెలిపారు.

## జీ తెలుగు మెగా ఈవెంట్ ముక్కుపుడక మహారాణి Vs మెగా జగద్ధాత్రి..

**ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు మన గుంతకల్లో!**




**అనంతపూర్, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :** నిరంతరం వినోద కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు బుల్లితెర అభిమానులకు తమకు ఇష్టమైన నటీనటులను నేరుగా కలిసే అవకాశం కల్పిస్తోంది. జీ తెలుగు ప్రేక్షకులు తమ అభిమాన సీరియల్ తారలను ప్రత్యక్షంగా కలవడమే కాదు, ఇంటికి పిలిచి ఆతిథ్యం అందించే అరుదైన అవకాశం కల్పిస్తోంది. ఆరంభం నుంచే ఆసక్తికరమైన కథ, ఆకట్టుకునే మలుపులతో కొనసాగుతున్న జీ తెలుగు సీరియల్స్ ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్యకాంతం నటీనటులతోపాటు ఇతర నటీనటులు ఈ నెల 21న(శనివారం) మన గుంతకల్లో నిర్వహించనున్న మెగా ఈవెంట్ ముక్కు పుడక మహారాణి Vs మెగా జగద్ధాత్రి.. కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతున్నారు. ఇక ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించనుంగా, పలువురు జీ తెలుగు నటీనటులు సందడి చేయనున్నారు. గుంతకల్ రైల్వే గ్రౌండ్ వేదికగా శనివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుంచి ముక్కుపుడక మహారాణి Vs మెగా జగద్ధాత్రి మెగా ఈవెంట్ పేరున ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరగనుంది. ఇక ఈ కార్యక్రమంలో భాగంగా గుంతకల్ ప్రేక్షకులకు జీ తెలుగు మరో సర్ప్రైజ్ని అందించనుంది. ఇందులో భాగంగా మీ టీవీలో 'జీ తెలుగు' ఛానల్ చూస్తూ సెల్ఫీతీసి 7032904615 నెం.కి వాట్సాప్ చేస్తే మీ అభిమాన తారలు నేరుగా మీ ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీ తెలుగు తారలు పలు కార్యక్రమాల్లో పాల్గొని అభిమానులతో ముచ్చటిస్తారు. సెల్ఫీ తీసుకుని పంపించిన కొందరు అభి మానుల ఇళ్లను సందర్శించి వారితో కలిసి సాయంత్రం ఐదు గంటలకు వేదిక వద్దకు ఊరేగింపుగా బయలుదేరుతారు. అభిమానుల కోలాహలంతో సందడిగా సాగనున్న ఈ కార్యక్రమంలో ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్యకాంతం సీరియల్స్ నటీనటులు పాల్గొని సందడి చేయనున్నారు. సరిగమప గాయనీగాయకులు గానంతో ప్రేక్షకులను అలరించనుండగా, డ్రామా జూనియర్స్ పిల్లలు తమ నటనతో ప్రేక్షకులకు వినోదం పంచ నున్నారు. బుల్లితెరపై నటనతో అలరిస్తున్న జీ తెలుగు తారలు తమ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపేందుకు మన గుంతకల్ వచ్చేస్తున్నారు. మరి మీరూ జీ తెలుగు నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్లో పాల్గొని మీ అభిమాన తారలను నేరుగా పలకరించే అవకాశం పొందండి.జీ తెలుగు చూస్తూ సెల్ఫీ తీసుకుని పంపించండి.. అభిమాన తారలను మీ ఇంటికి ఆహ్వానించే అవకాశం అందుకోండి!

## ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్ ప్రారంభం

**విజయవాడ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ సరికొత్త పథకం 'ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్'ను ప్రారంభించింది, ఇది మార్కెట్ లింక్డ్ పెన్షన్ ప్రోడక్ట్‌ని వినియోగదారులకు ఖర్చు, పన్ను సమర్థవంతమైన రిటైర్ మెంట్ ఫండ్‌ను నిర్మించడానికి వీలు కల్పిస్తుంది. రిటైర్‌మెంట్ ప్లానింగ్ అనేది కీలకమైన అంశం.. కస్టమర్‌లందరూ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేందుకు తప్పనిసరి. ఈ ప్రత్యేకమైన పథకం రిటైర్‌మెంట్ ప్లానింగ్‌లో చేరడం, ఆదాయాన్ని పెంచే దశలు రెండింటినీ సమర్థవంతంగా ప్రణాళిక చేసుకోవడానికి వినియోగదారులకు సహాయపడుతుంది.

**చిలకలూరిపేట పురపాలక సంఘం నూతన కమిషనర్ గా**
## నేడు బాధ్యతల స్వీకరించిన పి.శ్రీహరిబాబు



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):**చిలకలూరిపేట పురపాలక సంఘం నూతన కమిష నర్ గా పి. శ్రీహరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కదిరి మున్సి పాలిటీ,అనంతపురం జిల్లాలో అదనపు కమిషనర్ గా పని చేస్తూ చిలకలూరిపేటకు బదిలీ అయ్యా రు.ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన చుక్కల గోవిందరావు మాతృశాఖ అయినా సచివాల యానికి వెళ్లిపోయారు.

నూతన మున్సిపల్ కమిషన్ శ్రీహరిబాబు ను డి.ఈ రమణ, ఏ.ఈ లు, మున్సిపల్ మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా పని చేయాలి



**బాపట్ల, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ లు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో... పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాలున్న జిల్లాలో మత్స్య సంపద వృద్ధిని ఉటంకిస్తూ ప్రణాళికలు ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సమావేశమై మాట్లాడారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా విజన్ కొరకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రూపొందించే విజన్ డాక్యుమెంట్ ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర ముఖ్య సెంటర్లలో క్యూ ఆర్ కోడ్ ఉంచుతామన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచవచ్చన్నారు. అన్ని కళాశాలలోని విద్యార్థులకు విజన్ డాక్యుమెంట్ అందేలా చూడాలన్నారు. తదుపరి విద్యార్థులకు క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. సాంకేతిక రంగంపై అవగాహన లేని వారి కొరకు అన్ని ఎండీవో కార్యాలయాలలో డ్రాప్ బాక్సులు ఉంచా లన్నారు. ఈనెల 31వ తేదీలోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించి మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్ రూపొందించాలన్నారు. అక్టోబర్ 15వ తేదీ నాటికి జిల్లా స్థాయిలో డాక్యుమెంటరీ పూర్తి చేయాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో తీర ప్రాంతం అభివృద్ధిపై ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఆక్వా, వ్యవసాయ, పర్యాటక రంగాలపై సమగ్ర ప్రణాళిక ఉండాలని సూచించారు. ఆక్వా సాగు, ఆక్వా పార్కు, ప్రాసెసింగ్ యూనిట్లు, బీచ్ టూరిజం, చేనేత పార్కు అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అంశాలను ఇందులో జోడించాలన్నారు. పురుగు మందులు లేని వ్యవసాయ ఉత్పత్తుల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యంకు గురైన జిల్లాగా బాపట్ల



**బాపట్ల, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ వారు బాపట్ల జిల్లాను ప్రకృతి వైపరీత్యంకు గురైన జిల్లాగా గుర్తించి ఉపశమనం ప్రకటించారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 12 రెవెన్యూ (విపత్తు నిర్వహణ) శాఖ తేదీ 18. 9 .2024 ద్వారా బాపట్ల జిల్లా ను ప్రకృతి వైపరీత్యం కు గురైన జిల్లాగా ప్రభుత్వం గుర్తించి 'ఉపశమనం' ప్రకటించిందని తెలిపారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా 20 24 ఆగస్టు, సెప్టెంబరు మాసములలో సంభవించిన వరదలు, భారీ వర్షాల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరం, ఏ ఎస్ ఆర్ ,కాకినాడ ,ఏలూరు పశ్చిమగోదావరి, కృష్ణ గుంటూరు, బాపట్ల ,పల్నాడు జిల్లాలు ప్రకృతి ప్రకోపానికి గురి అయి అతలాకుతలమై నాయి అని ఆయన అన్నారు . తద్వారా ఆయా జిల్లాల్లో మానవ , పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం , నివాసాల ధ్వంసం వ్యవసాయ, ఉద్యానవన పంటల నష్టం ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు పరిశ్రమలు మొదలైనవి అంచనాలకు అందనంతగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ నష్టాన్ని ఆయా జిల్లా కలెక్టర్లు డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి )నందు ప్రస్తావించినప్పుడు ప్రభుత్వం వారు నష్టాన్ని స్వయంగా పరిశీలించి విజయనగరం, ఏ ఎస్ఆర్, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణ గుంటూరు, బాపట్ల ,పల్నాడు జిల్లాలను ప్రకృతి వైపరీత్యాలకు గురైన జిల్లాలుగా ప్రభుత్వం గుర్తించి ఉపశమనం ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో
## నిమగ్నమైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**బాపట్ల, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఉద్యానవనంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లెస్సీ సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ స్వయంగా ఉద్యానవనానికి విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సమాజ సేవ పట్ల ప్రేరేపించారు. ఉద్యానవనం, పర్యావరణాన్ని మెరుగుపరచడం, నివాసితులలో పౌర బాధ్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేతి తొడుగులు, చెత్త సంచులు , తోటపని పనిముట్లతో ఉదయాన్నే కళాశాల నుండి ర్యాలీగా ఉద్యానవనం చేరుకుని, ఉద్యానవనంను శుభ్రపరచడం జరిగింది. బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. రోజంతా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ పదార్థాలను చెత్తను సేకరించారు. పెరిగిన గడ్డి మొక్కలు తొలగించారు. పర్యావరణ పరిరక్షణ గురించి సమాచార సంకేతాలను ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషికి స్థానికులు అభినందనలు తెలిపారు. మా ఉద్యానవనం మెరుగుపరచడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చొరవ తీసుకోవడం చాలా అద్భుతంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పేదలకు మంచి వసతులతో గృహాలను మంజూరు చేయండి
### గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథిని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే గల్లా మాధవి



**గుంటూరు , సెప్టెంబర్ 19(ఆంధ్రపత్రిక):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పేదలకు మంచి వసతులతో గృహాలను మంజూరు చేయాలని, అదేవిధంగా నియోజకవర్గంలో వెనుకబడిన మేదర,రజకులకు మరియు పీకల వాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు. గురువారం గుంటూరు పర్యటనకు వచ్చిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గల్లా మాధవి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నివాసంలో తేనీటి విందుకు హాజరయ్యారు. మంత్రి పార్థసారధికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి నియోజకవర్గంలో పేదలు ఎదురుకుంటున్న సమస్యల్ని ఎమ్మెల్యే తీసుకుని వెల్లారు. వాటిలో ప్రధానంగా ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గం లో అనేక డివిజన్లో పర్యటించినప్పుడు అనేక మంది పేదలు తమకు ఉండటానికి ఇళ్ళు లేవని ఆవేదన వ్యక్తం చేశారని మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానంగా సీతమ్మ కాలనీలో 43 చెంచు కుటుంబాలు మరియు వెంకటరమణ కాలనీలో మేదర, రజక కుటుంబాలు 15 వరకు ఉన్నాయని వీరికి సొంత గృహాలు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. నల్లచెరువు 18 నుండి 25 లైన్లు మరియు నంబూరు సుభాని కాలనీలో సుమారు 110 మేదర కుటుంబాలు చుట్టుగుంట మరియు పీకలవాగు పరిసరాలలో 60 కుటుంబాలకు సొంత గృహాలు లేవు కొన్ని కుటుంబాలు పీకల వాగు కట్టమీద మరియు డ్రైనేజీ కాలువల మీద ఇళ్ళు నిర్మించుకొని ఉంటున్నారు. దీని వలన వర్షాకాలంలో వీరి ఇల్లు ముంపునకు గురై, రోగాలు ప్రబలి అనారోగ్యానికి గురై, మహిళలు, పిల్లలు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని, కొన్నిసార్లు ప్రమాదవశాత్తు పీకల వాగులో పిల్లలు కొట్టుకుపోయిన ఘటన కూడా ఉన్నదని, వీరందరికీ అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఇచ్చిన ప్రతిపాదనలకు మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందించారు.

## జనశిక్షణా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ర్యాలీ



**కొరిశపాడు ,సెప్టెంబర్ 19 ( ఆంధ్రపత్రిక ) :** నైపుణ్యాభివృద్ధి ఔత్సాహిక మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుచున్న జనశిక్షణా సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం శంకరాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు గౌరవనీయులు మన ప్రియతమ ప్రధానమంత్రి పిలుపుమేరకు స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమము నిర్వహింప బడింది. ఈ కార్యక్రమము జనశిక్షణా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ కే . శామ్ సునీల్ ఆధ్వర్యంలో నిర్వహింపబడినది. మహాత్మా గాంధీ కలలు కన్నది రాజకీయ స్వాతంత్రం కలిగిన భారత్ కోసం కాదని, పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారతదేశం కోసమని ఇప్పుడు మన ముందు ఉన్న కర్తవ్యం మురికిని నిర్మూలించి మన జన్మభూమి భారత్ కి సేవ చేయడం ఎంతో అవసరమని కావున ప్రతి పౌరుడు వారానికి రెండు గంటల చొప్పున పరిశుభ్రత కోసం చేస్తున్న సంకల్పాన్ని సాకారం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమమునకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జన శిక్షణ సంస్థ సంచాలకులు పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో పరిశుభ్రంగా కనిపించే దేశాలు అలా కనిపించడానికి కారణం ఆయా దేశాల పౌరులు మురికిని చెత్తచెదారాన్ని పేరనీవ్వకపోవడం అని అన్నారు స్వచ్ఛభారత మిషన్ గురించి నలుమూలల ప్రచారాన్ని ప్రతి పౌరుడు నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాన్ని మరియు పరిసరాలను ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను జనశిక్షణా సంస్థ నందు శిక్షణ పొందుతున్న మహిళలు శుభ్రం చేయడం జరిగింది తదనంతరము జన శిక్షణ సంస్థ నందు శిక్షణ పొందుతున్న మహిళలు తయారుచేసిన గుడ్డ సంచులను స్థానిక మహిళలకు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జన శిక్షణ సంస్థ శిక్షకురాలు వి .ప్రసన్న మరియు అంగన్వాడీ టీచర్ ఎస్ .మెర్సీ గ్రేస్ మరియు శిక్షణ పొందుతున్న మహిళలు 40 మంది పాల్గొన్నారు అనంతరము స్వచ్ఛభారత్ పై ర్యాలీ నిర్వహించబడినది .

## అట్టహాసంగా "అతుల్ ఆటో" షోరూమ్ నూతన ప్రారంభోత్సవం
### గుంటూరు ఆటోనగర్‌లో అందుబాటులోకి తెచ్చిన రామ్ కోర్ డీలర్స్





**గుంటూరు , సెప్టెంబర్ 19( ఆంధ్రపత్రిక ):** ఆటో వ్యాపార రంగంలో అగ్రగామి గా పేరు పొందిన "అతుల్ ఆటోస్ గుంటూరు ఆటోనగర్ లో షోరూమ్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. 29 యేళ్ళ అనుభవం కలిగిన రామ్ కోర్ డీలర్స్ తో కలిసి ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. అతుల్ ఆటో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ చంద్ర, రామ్ కోర్ మేనేజింగ్ పార్ట్ ర్నర్ ప్రకాష్ రావు అతిథులుగా హాజరై షోరూమ్ ని ప్రారంభించారు. అనంతరం నూతన ఆటోలను ఆవిష్కరించి మొదటి కస్టమర్లకు తాళాలు అందజేశారు. ఇందులో భాగంగా నీరజ్ చంద్ర మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అతుల్ ఆటో సేవలు అందిస్తుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాలను ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. రామ్కోర్ మేనేజింగ్ పార్ట్నర్ ప్రకాష్ రావ్ మాట్లాడుతూ వినియోగదారులకు విస్తృతంగా సేవలు అందించడం కోసం ఈ నెలాఖరు లోపు జిల్లాలోని నర్సరావుపేట, సత్తెనపల్లి, పొన్నూరు, చిలకలూరిపేట, తదితర ప్రాంతాల్లో 6 నూతన బ్రాంచ్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ శాఖలన్నీ 30 - 40 కిలో మీటర్ల మధ్యలో ఏర్పాటు చేసి కస్టమర్ల ఇబ్బందులను సత్వరమే పరిష్కారం చేసేలా కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. అన్నీ విభాగాల్లో అతుల్ ఆటోస్ నెం-1 గుర్తించి తాము ఈడీలర్ షిప్ ని తీసుకున్నామని అన్నారు. వినియోగదారులు తమసేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. అతుల్ ఆటో జోనల్ మేనేజర్ రామారావు మాట్లాడుతూ డబుల్ బ్యాటరీతో తీర్చిదిద్దిన ఎలక్ట్రిక్ ఈవాహనా లు 200 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని అన్నారు. అతుల్ ఆటోమొబైల్స్ లో డీజిల్, ఎల్పీజీ, ఎలక్ట్రిక్, అన్ని రకాల ప్యాసింజర్ మరియు గూడ్స్ ఆటోలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కోర్ డీలర్స్ ప్రతినిధులు, అతుల్ ఆటో మోటార్స్ ప్రతినిధులు ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రయాథ్లాన్ ప్లేయర్ కు ఆర్థికసాయం అందచేసిన తులసి ధర్మచరణ్



**గుంటూరు, సెప్టెంబర్ 19 ( ఆంధ్రపత్రిక ):** గుంటూరు నగరానికి చెందిన వీసం వెంకట నాగసాయి (అండర్ -13) ట్రయాథ్లాన్ ప్లేయర్ కు వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని గురువారం వేద సీడ్స్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ ట్రయాథ్లాన్ అనేది ఈత, సైక్లింగ్, పరుగు పందాలను మిళితం చేసే బహుళ క్రమశిక్షణ కలిగిన క్రీడ అని, విరామం లేకుండా వరుసగా రేసులను నిర్వహిస్తారని, అథ్లెట్ల ఓర్పు, బలం, బహుముఖ ప్రజ్ఞను పరీక్షించడానికి ప్రసిద్ధి చెందిన ఈ క్రీడను ఎంచుకొని స్టేట్ లెవర్ లో వెంకట నాగసాయి రెండుసార్లు గోల్డ్ మెడల్ సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో అక్టోబర్ 9వ తేదీ నుండి 13వ తేదీవరకు ఈజిప్ట్ లో జరిగే పోటీలలో వెంకట నాగసాయి మన దేశం తరపున పాల్గొనటం గుంటూరు జిల్లా వాసులకు గర్వకారణం అని అన్నారు. ఇలాంటి ప్రతిభ గల వారిని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే దేశానికి ప్రపంచవ్యాప్తంగా మంచి పేరును, ఒలింపిక్స్ లో వారి సత్తాను నిరూపించుకొని గోల్డ్ మెడల్ ను సాధిస్తారని తెలిపారు. మోడరన్ పెన్టల్తాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ నుంచి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ధర్మచరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేయర్ తల్లి వీశం శ్రీలక్ష్మీ, రవికుమార్, పాల్గొన్నారు.

## అన వేమారెడ్డి ట్రస్టు విద్యా, సామాజిక సేవలు అభినందనీయం
### మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి



**గుంటూరు, సెప్టెంబర్ 19 ( ఆంధ్రపత్రిక ):** రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన అన వేమారెడ్డి ట్రస్ట్ ద్వారా గుంటూరు నగరం జిల్లాలోని, రెడ్డి సమాజ బాలికల కోసం భోజన, వసతి గృహాన్ని ఏర్పాటు చేసి వేలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన కార్యవర్గ సభ్యుల విద్య, సామాజిక సేవలు అభినందనీయమని ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ పార్లమెంటు సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు. అన వేమారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీమతి అండ్ శ్రీ ఉడుముల కోటి రత్నం సాంబి రెడ్డి రెడ్ల బాలికల వసతి గృహం లో స్థలదాత ఉడుముల సాంబ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వేదిక ద్వారా 57 మంది విద్యార్థినులకు పదివేల రూపాయలు చొప్పున 5,70,000 ఉపకార వేతనాలు, బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ లక్ష రూపాయలు ఆర్థిక సహకారం జ్ఞాపికలు అందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాకారం కోసం కృషి చేయాలని కోరారు. నరసరావుపేట మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్లోబలీకరణ నేపథ్యంలో ఏ రంగంలో రాణించాలన్నా కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీషు భాష పై ప్రతి విద్యార్థిని పట్టు సాధించాలని తెలియజేశారు. సభకు చల్ల అంజిరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో డాక్టర్ మోదుగుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎస్ ఆర్ కే రెడ్డి, బండి సుధావాణి అశోక్ రెడ్డి, గాదే సుజాత, చాగంటి రఘురామిరెడ్డి, స్కాలర్షిప్ కమిటీ చైర్మన్ అండ్ స్థానిక కార్పొరేటర్ ఉడుముల లక్ష్మిశ్రీనివాస్ రెడ్డి, కంది సంజీవరెడ్డి, చాగంరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనవేమ ట్రస్ట్ అధ్యక్షులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి, కార్యదర్శి వణుకురి సూరారెడ్డి, కోశాధికారి ఉడుముల రాజేష్, సత్యనారాయణ రెడ్డి, వసతి గృహం పర్యవేక్షకురాలు సుజాత, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## నేటి నుండి నియోజకవర్గం స్థాయి ఆటల పోటీలు



**నూజివీడు సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక ):** నూజివీడు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు శుక్రవారం యస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రారంభమతాయని ప్రధానోపాధ్యాయుని హేమలత తెలిపారు. నియోజకవర్గంలోని ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు, చాట్రాయి, మండల బాలుర క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. అందుకోసం క్రీడా ప్రాంగణాలను సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిద్ధం చేశారని చెప్పారు. జూనియర్, సీనియర్ బాలుర విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ,బ్యాడ్మింటన్, యోగా ,చెస్ పోటీలు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని 4 మండలములలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అన్నామణి, వనజ, నాగరాజు ,సుగుణ రావు, రవీంద్ర ,స్వప్న, రాజేంద్రప్రసాద్, రాణి ,సరళ, ఆరతి పాల్గొన్నారు

## ఐ హెచ్ ఐ పి పై శిక్షణ



**బాపట్ల, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక) :**బాపట్ల జిల్లా పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులకు గురువారం జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ సమావేశ మందిరము నందు ఐ హెచ్ ఐ పి పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఐహెచ్ఐపి యొక్క ఆవశ్యకతను , సీజనల్ వ్యాధులపై పై అవగాహన కల్పించడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రైవేట్ హాస్పిటల్స్ కు ఆదేశించడం జరిగింది. వర్షాలు కురిసిన నేపథ్యంలో నీరు కలుషితమైతే అతిసారం , టైఫాయిడ్ ,హెపటైటిస్ వంటి వ్యాధులు-మురుగు కాల్వలలోను ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి డెంగ్యూ , చికున్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అటువంటి వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చికిత్స కోసం వచ్చే రోగుల వివరాలు ప్రతిరోజు ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేసి పంపాలని యాజమాన్యాలకు డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారి డాక్టర్. రోహిణి రత్నశ్రీ ,జిల్లా డేటా మేనేజర్ యన్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం: హెచ్ఎం బద్రిరెడ్డి



**వేటపాలెం, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం ఎంతగానో అవసరమని అక్కయ్యపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవనం బద్రి రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఐటీసీ అనుబంధ సంస్థ ఫినిష్ సొసైటీ వారి ఆర్థిక సహకారంతో, ప్రధానోపాధ్యాయులు బద్రి రెడ్డి తల్లిదండ్రులు స్వర్గీయ వెంకటేశ్వర రెడ్డి, రత్తమ్మల జ్ఞాపకార్థం ఆర్థిక సహాయంతో హ్యాండ్ వాష్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫినిష్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ రాజా పాల్గొని మాట్లాడారు. హెచ్.ఎం.బద్రిరెడ్డి గతంలో ఆదినారాయణ పురంలో పని చేసిన రోజుల్లో 12 ట్యాప్ లతో అక్కడ హ్యాండ్ వాష్ స్టేషన్ ను నిర్మించామని, విద్యార్థుల అందరు చదువుతో పాటు, విద్యార్థి దశ నుండే సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసుల రెడ్డి, అనురాధ, బాలసుబ్రహ్మణ్యం, ఖమరున్నిసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిన్నెకల్లులో ప్రజావేదిక కార్యక్రమం

**సంతమాగులూరు, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** మండల పరిధి లోని మిన్నెకల్లు గ్రామంలో ప్రజా వేదిక నిర్వహించబడుతుందని మ ండల ఎంపీ డీవో తెలిపారు. నేడు ఉదయం 10.30 గంటలకు సచివాలయం వద్ద 100 రోజుల కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రజా వేదిక నిర్వహించ బడును, ఈ కార్యక్రమము గౌరవ విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జరుగును. కావున అన్ని గ్రామాల్లోని ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రతి ఒక్కరు హాజరయ్యి కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.



## వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి

**బాపట్ల ,సెప్టెంబర్ 19 (ఆంధ్ర పత్రిక):**వాహన దారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి అని బాప ట్ల సీఐ అహ్మద్ జాని అన్నారు. గురువారండ్రైవింగ్ లైసె న్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడు పుతున్న వారిని సూర్యలంక రోడ్డు లో తనిఖీలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ అహ్మద్ జానీ , ఎస్సై విజయ్ కుమార్ ట్రాఫిక్ ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. వాహనాలు నడుపుతున్న మైనర్లను ఆపి తనిఖీలు నిర్వహించారు. బయటకు వచ్చినపుడు రికార్డులు తప్పకుండా వెం ట తెచ్చుకోవాలన్నారు. వాహనాలు తనిఖీచేసి పత్రాలు లేని వాహన దారు లకు జరిమానా విధించారు. రెండు ద్విచక్ర వాహనాలకు సరైన వాహన పత్రాలు లేకపోవడంతో వాహనాలకు సీజ్ చేశామని సీఐ అహ్మద్ జానీ తెలిపారు.





# అందరి సమిష్టి కృషితోనే విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం



పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి- గొల్లపూడిలో 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**మైలవరం,(గొల్లపూడి), సెప్టెంబర్ 19: (ఆంధ్రపత్రిక):** అందరి సమిష్టి కృషితోనే ప్రకృతి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మహేంద్రనగర్ వారి సౌజన్యంతో 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆయన గురువారం దుస్తులను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ వరదల సమయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ తరపున దుస్తులు, నిత్యావసర వస్తువులను వితరణ గావించిన కమర్షియల్ కాంప్లెక్స్ కమీటీ సభ్యులను అభినందించారు. ఎప్పుడూ ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా, వరదల వల్ల నష్టపోయిన బాధితులు, అన్నదాతల కుటుంబాలను కూడా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. వరదల్లో పూర్తిగా నష్టపోయిన ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం ప్రకటించారని వెల్లడించారు. గతంలో ఎన్నడూ చూడని విపత్తును ఎదుర్కొన్నామన్నారు.

## తానా ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ




**మైలవరం, (గొల్లపూడి), సెప్టెంబరు 19: (ఆంధ్రపత్రిక):** తానా ఆధ్వర్యంలో వదర బాధితులకు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేశారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో 480 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. తానా ప్రతినిధి వల్లేపల్లి శశికాంత్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## సుందరమ్మ హైస్కూల్‌కు బియ్యం అందించిన సుజనాచౌదరి



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :** స్థానిక వన్‌టౌన్ లోని సుందరమ్మ హై స్కూల్ పాఠశాలకు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాల మేరకు గురువారం 50 కేజీల బియ్యం అందజేశారు. బాలి కల పాఠశాల అయిన సుందరమ్మ హైస్కూల్‌కు బియ్యం అందించి సాయం చేయాలని ప్రిన్సిపల్ రత్నకుమారి ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించారు. దీనిపై పాఠశాలకు తక్షణమే బియ్యం అంద చేయా లని సుజనా చౌదరి ఆదేశాలు జారీ చేయగా కార్యాలయ సిబ్బంది పాఠశాలకు వెళ్లి బియ్యం అందించారు. సుందరమ్మ హైస్కూల్‌కు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు బియ్యం అందచేయడంపై స్థానిక బిజెపి నాయకులు వడ్లాని మాధవరావు హర్షం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సుజనాచౌదరి పనిచేస్తున్నారని కొనియాడారు.

## వరద బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 18, (ఆంధ్రపత్రిక) :** ఇటీవల వరద ముంపు ప్రాంతాల్లోని పలువురు బాధితులకు వైసీపీ అధ్యక్షులు వైఎస్. జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమ వైసీపీ నాయకులు షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులను పంపిణీచేసినట్లు వైసీపీ పశ్చిమ యువనాయకులు కర్రి గౌరి చెప్పారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. వరద బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందచేసేందుకు తమ నాయకులు జగనన్న సారథ్యంలో తామెప్పుడూ సిద్ధమేనని అన్నారు.

## చీమలపాడుఅంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం




**ఎ. కొండూరు సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక ):** ఎ. కొండూరు మండలం చీమలపాడు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన దగ్గరనుంచి మరి బిడ్డకు జన్మనిచ్చేంత వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరి యు తల్లులకు అవగాహన కల్పించి వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి సూపర్వైజర్ టీ.శివకుమారి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు నాటిన మొక్కే రేపు పర్యావరణ రక్షణ కవచం

## పచ్చదనం పరిశుభ్రతతోనే మన ఆరోగ్యానికి భద్రత

**మచిలీపట్నం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడమే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్ల బనేని బాలసౌరీల లక్ష్యం**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపిచంద్**






**మచిలీపట్నం, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్‌లో మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం డివిజన్ లో ఎమ్మార్వో ఆఫీస్, సబ్ జైల్ వెనకాల గల రెవిన్యూ స్థలంలో నీరు నిల్వ ఉండి చెరువును తలపిస్తున్నందున దోమలు ఏర్పడి వ్యాధులు వస్తున్నాయని చుట్టుపక్కల కుటుంబాల ప్రజలు మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రజా దర్బారులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంజన్ తో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో నీరు తోడించి, డ్రైనేజీల్లో దోమల మందు పిచికారి చేయించి, 45వ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఎస్ఐ, వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, డివిజన్ సచివాలయ అడ్మిన్ షేక్ అల్లా బక్షు, తదితర సచివాలయ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మొక్కలు నాటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూఎమ్మార్వో, సబ్ జైల్ వెనుక భాగాన రెవెన్యూ స్థలంలో నీరు చెరువును తలపించే విధంగా నిల్వ ఉండి చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి విషయం తెలిసిన వెంటనే ఇంజన్ తో నీరు త్రోడించి చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బం దులు పడకుండా డ్రైనేజీ వ్యవస్థను సరి చేస్తామని అక్కడి ప్రజలకు గొర్రెపాటి గోపీచంద్ హామీ ఇచ్చారు.గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల మచిలీపట్నంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వీర్యమైందని మండిపడ్డారు. కొద్దిపాటి వర్షానికి 45వ డివిజన్ లోని ప్రధాన డ్రైనేజీ సరిగా లేనందున బస్టాండ్, జిల్లా కోర్టు సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటరు, సిడింబి అగ్రహారం పూర్తిగా మునిగిపోతోందని, అట్లా వర్షం వచ్చినప్పుడు మునగకుండా డ్రైనేజీ వ్యవస్థని సరి చేసే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి లు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నారు అన్నారు.మచిలీపట్నం నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో సుందర నగరంగా తీర్చిదిద్దాలి అనే ఉద్దేశంతో ఇప్పటికే మున్సిపల్ అధికారులతో ప్రతి డివిజన్ లోను శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తూ, అక్కడ ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరించే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లు కృషి చేస్తున్నారు అన్నారు.

ప్రజలు కూడా ఆలోచన చేసి డ్రైనేజీల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలు వేయకుండా శాని టేషన్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందజే యాలని, పరిశుభ్రతతోనే మనం ఆరోగ్యంగా ఉండగలమని ప్రజలు గ్రహించాలి అన్నారు.మచిలీపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ కాలుష్యం నుండి మనల్ని మనం కాపాడుకో వాలి అంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఈరోజు నాటిన మొక్కే రేపు మనకు రక్షణ కవచంగా మారుతుంది అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ కార్యక్ర మానికి ప్రజల భాగ స్వామ్యం ఎంతో అవసరం అన్నారు.మొక్కలు నాటడమే కాకుం డా వాటి సంరక్షణ చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉంది అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షించడమే కాకుం డా మచిలీపట్నం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత నగర ప్రజలపై ఎంతో ఉంది అన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు

**ఇబ్రహీంపట్నం, జి కొండూరు, మైలవరంలో మెడికల్ క్యాంపులను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



**మైలవరం, సెప్టెంబర్ 19: (ఆంధ్రపత్రిక):** వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ముందస్తుగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నంలో, జి కొండూరులో, మైలవరంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల కొరత సమస్య ఉందన్నారు.దీనిపై మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు నారాయణ కి ఇప్పటికే వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. మరోసారి మంత్రిని కలసి సమస్యను వివరిస్తానన్నారు. దాతలు ఇచ్చిన సొమ్మును వాడి ఇతర ప్రాంతాల నుంచి మున్సిపల్ కార్మికులను రప్పించి కొండపల్లిలో పారిశుద్ధ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఉచిత వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. మైలవరం నియోజకవర్గంలో విషజ్వరాల నివారణకు విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఏ కొద్దిపాటి జ్వరం వచ్చినా ముందస్తుగా రక్తపరీక్షలు చేయించుకుని తగు చికిత్సలు పొందాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించి ప్రజారోగ్య పరి రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.మిత్ర మల్టీ స్పెషాలిటీ, శ్రీ ప్రత్యూష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ ఆసుపత్రుల వైద్యులు ఇక్కడి రోగులకు వైద్యసేవలు అందించారు.వైద్య శిబిరం నిర్వాహకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా)ను ప్రత్యేకంగా అభినందించారు.ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన క్యాంపులో గుండె, ఫిట్స్, వెన్నుముక సమస్యలు, తలనొప్పి, బి.పి. షుగరు, ఇ.సి.జి, ఎత్తు, బరువు, పల్స్, టెంపరేచర్ మరియు ఇతర జనరల్ పరీక్షలు చేశారు. స్త్రీలు, పిల్లల వ్యాధులకు పరీక్షలు చేసి ప్రత్యేక సేవలను అందించారు. అవసరమైన వారికి మందులు, పండ్లు ఉచితంగా అందజేశారు. ప్రభుత్వంతో పాటు సొంత గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ట్రస్టులు, స్వచ్ఛందసంస్థలు, దాతలు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వరద ప్రభావం నుంచి త్వరితగతిన ఉపశమనం కలిగేందుకు ప్రజలకు సేవలు అందించిన ఎన్డీఏ మహాకూటమి శ్రేణులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, మీడియాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

# మసీదులకు మైక్ సెట్లు, కార్పెట్ల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :** అంజుమన్ అహలే ఇస్లాం ప్రొద్దుటూరు కడప జిల్లా, కర్నూలు ముస్లిం సోదరులు మరియు జాహిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సహకారంతో విజయవాడ వరద ప్రాంతంలో నష్టపోయిన మసీదులకు మైక్ సెట్లు, ముసల్లాలు (కార్పెట్)లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ శాఖ,న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ పంపిణీ చేసారు.

గురువారం ముసాఫిర్‌ఖానాలో జరిగిన కార్యక్రమంలో పలు మసీదులకు వీటిని అందచేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, ఎమ్.హెచ్. పి.ఎస్. అధ్యక్షులు ఫరూక్ షుబ్లీ, మౌలానా హుస్సేన్ అహ్మద్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ**



**మచిలీపట్నం, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** ఏఐసీసీ పిలుపుమేరకు పిసిసి ఆదేశాల మేరకు గురువారం స్థానిక చిలకలపూడి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ మాట్లాడుతూ మహారాష్ట్ర శివసేన షిండే వర్గం శాసనసభ్యుడు సంజయ్ గైక్వాడ్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసి యావత్ భారత ప్రజానీకానికి దిగ్భ్రాంతికి గురి చేశారని అతడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని అతడిని కఠినంగా శిక్షించాలని కోరారు. గత పదేళ్లలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కవ్వింపు రాజకీయాలు ద్వేషపూరిత మాటలు ఎక్కువ య్యాయని దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఆపాలని పిలుపునిచ్చారు. బిజెపి, శివసేన కవ్వింపు రాజకీయాలను తరిమికొట్టాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ ని కలిసి వినతి పత్రం అందించి శివసేన షిండే వర్గం శాసనసభ్యుడు సంజయ్ గైక్వాడ్ ను అరెస్టు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మువ్వా మోహన్ రావు,మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలసిల సుబ్రహ్మణ్యం, పిసిసి డెలిగేట్ కోక ఫణి భూషణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ మహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు వ్యాయామ ఉపాధ్యాయుల సబ్ జోన్ సెక్రటరీ నిమ్మకూరి సుగుణ రావుకు సన్మానం



**నూజివీడు, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక ):** యస్ ఆర్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో నూజివీడు మండల బాలుర మరియు బాలికల ఆటల పోటీల సెలక్షన్స్ విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమముగింపు కార్యక్రమంలో ముసునూరు, ఆగిరిపల్లి,చాట్రాయి, నూజివీడు మండల వ్యాయామ ఉపాధ్యాయుల సెక్రటరీ సుగుణరావును నూజివీడు మండల వ్యాయామ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు సన్మానించారు ఈ కార్యక్రమంలో యస్ ఆర్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని హేమలత పాల్గొన్నారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర మాట్లాడుతూ నాల్గు మండలాల వ్యాయామ ఉపాధ్యాయుల సమ్యస్యలు కోసం కృషి చేశారని తెలిపారు. నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. ఎంతో మంది వ్యాయామ ఉపాధ్యాయులకు మార్గదర్శ కముగా నిలిచారని తెలిపారు..సబ్ జోన్ ప్రెసిడెంట్ లక్ష్మి మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయునుల పట్ల సోదర భావంగా ఉండి అందరినీ కలుపుకుని వెళ్తారని తెలిపారు. మంచి వ్యక్తిని మండల ఆటల పోటీలలో మేము సన్మానించడం గౌరవంగా భావిస్తామని తెలిపారు.సన్మాన గ్రహీత మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కష్టపడి ఈ స్థాయికి చేరానని, సేవ చేయటంలో ముందు ఉంటానని, ఇంతకు ముందు వేరే జోన్ లో చేశానని కాని నూజివీడు సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయులు పద్దతి, ప్రణాళికతో ఉంటారని, ఈ వ్యాయామఉపాధ్యాయిలతో కలసి చెయ్యటం గౌరవంగా భావిస్తానని తెలిపారు నాకు సన్మానము చేసిన నూజివీడు మండల వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు అందరికీ చదువుతో పాటు క్రీడల కుప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. చిన్నప్పటి నుంచి కష్టపడే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు..జాతీయ స్థాయి క్రీడాకారులు గా పేరు తెచ్చుకోవాలని, మంచి ఉద్యోగంతో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల వ్యాయామ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయిలు అన్నామణి, లక్ష్మి, వనజ, స్వప్న, రాణి, రాజేంద్రప్రసాద్ ,సరళ, ఆరతి, నాగేశ్వరరావు, రాజ్ కుమార్, రవీంద్ర పాల్గొన్నారు.

# పాలఫ్యాక్టరీ పునరుద్దరణకు తక్షణసాయం అందించండి

**ఎన్‌డిడిబి ఛైర్మన్‌కు కృష్ణా యూనియన్ ఆంజనేయులు వినతి**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 19, (ఆంధ్రపత్రిక) :** వరదలకు నష్టపోయిన విజయవాడ పాల ఫ్యాక్టరీకి సాయం అందిచాలని గురువారం ఢిల్లీ ఐకార్‌లో జరుగుతున్న డెయిరికాన్ఫరెన్స్‌లో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డిడిబి) ఛైర్మన్ డాక్టర్ మీనేష్‌షా ని కలిసి కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు , మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు ఒక వినతిపత్రం సమర్పించారు. విజయవాడలో ఇటీవల వచ్చిన తుపాన్ వరదల వల్ల కృష్ణా మిల్క్ యూనియన్, విజయవాడ ఫ్యాక్టరీ పూర్తిగా ముంపునకు గురై అపార నష్టం వాటిల్లిందని తెలియపరిచారు. గతంలో సమితి సంక్షోభాలలో ఉన్నప్పుడు ఎన్‌డిడిబి అనేకసార్లు మద్దతుగా నిలిచిందని, ఈ విపత్కర పరిస్థితులు అధిగమించడానికి, ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తక్షణ సహాయం అందించాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఎన్‌డిడిబి ఛైర్మన్ డాక్టర్ మీనేష్ షా సానుకూలంగా స్పందించి, ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా జి. కిషోర్, రీజినల్ హెడ్ (దక్షిణ రీజియన్ హెడ్ )నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ ( ఎన్‌డిడిబి) వారికి కూడా వినతిపత్రం అందచేయడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**ఎ. కొండూరు ,సెప్టెంబర్ 19 (ఆంధ్ర పత్రిక):**ఎ. కొండూరు మండలంలోని కొత్త రేపూడి వాగు నుండి గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ మలమంటి ఏసు పాదంను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.



# ఇచ్చిన హామీ నెరవేర్చాం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని నెరవేరు స్తున్నట్లు చెప్పారు. ఈ యూనిట్ ద్వారా రోజుకు 10 మంది కిడ్నీ రోగులకు డయాలసిస్ నిర్వహించే అవకాశముందన్నారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో యూనిట్ సామర్థ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు పూర్త యిన సందర్భంగా శుక్రవారం ఈ యూనిట్‌ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.

# ఆపరేషన్ బుడమేరు..

(మొదటిపేజీ తరువాయి)

నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. సమావేశానికి జలవనరుల శాఖ ఈఎన్సీ,ఎస్.ఇ,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ, సర్వే అధికారులు హాజరయ్యారు. సమీక్ష అనంతరం మంత్రి రామానాయుడు మాట్లా డుతూ.. బెజవాడ దుఃఖ దాయనిగా పిలవబడుతున్న బుడమేరుకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళికపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో బెజవాడ ముంపు రహిత పట్టణంగా తీర్చి దిద్దాలని సీఎం చంద్రబాబు ఆలోచన లక్ష్యంగా ప్రతి రోజు రివ్యూ సమీక్షలు చేస్తున్నామని పేర్కొన్నారు. బుడమేరు ఆక్రమణలకు సంబంధించి విద్యాధరపురం నుంచి గుణదల వరకు వీఎంసీ పరిధిలో ఎక్కువ ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించామని మంత్రి రామానాయుడు చెప్పారు. ఈ లిమిట్‌లో 202 ఎకరాలకు గాను 70 ఎకరాలు ఆక్రమణ పాలయింది.. ఆక్రమణ స్థలంలో 3051 ఇళ్ల నిర్మాణాలు జరిగాయని గుర్తించామని మంత్రి పేర్కొన్నారు. బుడమేరు విస్తీర్ణం ఎంతవరకు ఉంది.. ఎంతవరకు ఆక్రమణ జరిగిందో వాస్తవ నివేదికను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తున్నామని మంత్రి నిమ్మల చెప్పారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు వరకు పలు గ్రామాలు, నగరంలో పలు వార్డులు విస్తరించి ఉన్నాయన్నారు. చీమల వాగు, కేసరపల్లి, ఎనికెపాడు యూటీ నుంచి కొల్లేరు వరకు సామర్థ్యం గట్లు పటిష్ట, లైనింగ్ విస్తరణ చేసేందుకు సమీక్ష చేసామని అన్నారు. అలాగే.. బుడమేరు ఓల్డ్ ఛానల్ ఇళ్ల, పట్టణ మధ్య నుంచి ప్రవ హించడం వల్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి పాములు కాల్వ, ముస్తాబాద్ కెనాల్, ఎనికేపాడు వరకు ఉన్న కాలువకు ప్రత్యామ్నాయంగా విస్తరణతో వరద నీరు మళ్లింపు అవకాశాలు ఎంతవరకు ఉన్నాయో అభిప్రాయాలతో వాస్తవ పరిస్థితిపై సమీక్ష చేసినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# దేశంలో జమిలి ఎన్నికలు అవసరం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలపై పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వంద రోజులకు స్థానిక ఎన్ని కలు జరుగుతాయని ఆమె చెప్పారు. అభివృద్ధికి అవరోధం లేకుండా ఉండేందుకే జమిలి ఎన్నికలు అవసరమని ఆమె స్పష్టం చేశారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగితేనే అభివృద్ధి సాధ్యమవు తుందని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలపై మంచి ఆశతో ఉన్నామన్నారు. దేశ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ ఆలోచన చేయాలన్నారు. విదేశాలకు వెళ్లి కాంగ్రెస్ దేశ గౌరవాన్ని భంగం చేస్తోందని ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి విమ ర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ నిన్న (బుధవారం) ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా... దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. ఈ విధానం ఆచరణాత్మకం కాదని, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, సమాఖ్య విధానానికి వ్యతిరేకమని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. మోదీ ప్రభుత్వం అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. జమిలి విధానాన్ని దేశం అంగీకరించబోదని పేర్కొన్నారు. 'ఒక దేశం.. ఒకేసారి ఎన్నికలు' అంశం బీజేపీ మరో చౌకబారు ఎత్తుగడ అని టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ విమర్శించారు.

# వైసిపిలో త్యాగాలకు విలువ లేదు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌రెడ్డికి విశ్వసనీయత లేదని సంచలన విమర్శలు చేశారు. వైసీపీలో త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌ను గెలిపించాలని ఆనాడు రాజీనామాలు చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను జగన్‌రెడ్డి మరిచిపోయారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. సభల్లో జగన్ ఎప్పుడూ తన గురించి మాట్లాడలేదని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వాపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ పవన్ కళ్యాణ్ తన గురించి మాట్లాడారని ప్రశంసించారు. తనపై పవన్ ఎంతో అభిమానంతో ఉన్నారని కొనియాడారు. పవన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. తనతోపాటు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కలిసి జనసేనలో చేరుతారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. పవన్ కళ్యాణ్‌తో భేటీ తర్వాత జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నాను. ఒంగోలులో సభ ఏర్పాటు చేసి అక్కడ జనసేన కండువా కప్పుకుంటాను. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నాతో జనసేనలోకి వస్తారు.

# ఆక్వాను దెబ్బతీసిన జగన్

**విజయవాడ,సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక):** జగన్ హయాంలో ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిన్నదని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అన్నిరంగాలను విఫలం చేసినట్లే ఈ రంగాన్ని కూడా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కృష్ణాజిల్లా పామర్రు మండలం కురుమద్దలిలో ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీని ఆక్వా హబ్‌గా మారుద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు వెళ్దామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీడ్, ఫీడ్ విషయంలోనూ జగన్ వేధింపులకు గురి చేశారని మండిపడ్డారు. జే ట్యాక్స్ బాదుడుతో ఆక్వారంగం సర్వనాశనమైందని, ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య రంగాన్ని జగన్ ఫినిష్ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కశ్మీర్‌లో ఉగ్రవాదం ఉండదు

(మొదటిపేజీ తరువాయి)

అమిత్ షా గట్టిగా విమర్శించారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో మరోసారి స్పష్టమైంది. కశ్మీర్ విషయంలో ఆ రెండు ఒకేవిధమైన ఏజెండా, ఉద్దేశంతో ఉన్నాయని అమిత్ షా స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా విపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పాకిస్థాన్‌పై భారత దేశం చేసిన ఎయిర్ స్ట్రయిక్స్ సర్జికల్ దాడులకు సంబంధించి రుజువు అడిగి భారత సైన్యాన్ని కించపరిచాడని మండిపడ్డారు. దేశ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. దేశ వ్యతిరేక శక్తులతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చేతు లు కలుపుతూనే ఉందని అమిత్ షా విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ బిజీగా ఉన్నాయి. ఎన్నికల ప్రచారంలో ఆర్టికల్ 370 చర్చకు వచ్చింది. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ హామీ ఇస్తోంది. ఎన్సీ వాదనలతో పాకిస్థాన్ ఏకీభవించింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్, పాకిస్థాన్ అవలంబిస్తోన్న విధానాలను కేంద్ర ప్రభుత్వం తప్పు పట్టింది. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీ వైఖరితో ఏకీభవిస్తున్నామని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా స్పష్టం చేశారు. కశ్మీర్‌లో కూటమి గెలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 పునరుద్దరణ గురించి నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటన చేసింది. ఆ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పందించలేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి మాత్రం కాంగ్రెస్ పార్టీని కలిపి మాట్లాడారు. ఆ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఉందనే విషయాన్ని మరచిపోయారని గుర్తుచేశారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించబోమని తేల్చి చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అణచి వేస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.

# హిందీలోకి 37 వేల తీర్పులు

(మొదటిపేజీ తరువాయి)

స్థానంలో తమిళం ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. రాజ్యాంగం గుర్తించిన ప్రాంతీయ భాష ల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన 22 భాషల్లోకి అను వదిస్తున్నట్టు తెలిపారు. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. విచా రణ సమయంలో ఈ–ఎస్‌సీఆర్ ఉపయోగించి పాత తీర్పులను ప్రస్తావించాలని న్యాయవాదులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఈ–ఎస్‌సీఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకూ వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది. విచారణ సమయంలో న్యాయవాదులు ఈ–ఎస్‌సీఆర్‌ను ఉప యోగించి తమ వాదనల్లో గతంలో ఇచ్చిన తీర్పులు ఉదహరించుకోవచ్చు. ఈ తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ)కి సంబంధించిన పోర్టల్‌లోనూ అందుబాటులో ఉంటాయి. అయితే.. సుప్రీం తీర్పుల అనువాదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కోర్టుల్లో అందుబాటులోకి వస్తుం దని ధర్మాసనం పేర్కొంది.

# మంచి నీటిని అందించాలి

(మొదటిపేజీ తరువాయి)



ద్వారా నీటిని అందించాల్సి ఉందని.. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 2019–24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు, అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు తెలిపారు. సీఎం మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైసీపీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పడాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటిని ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం తెలిపారు. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి, మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి ఆఖరీ సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యం చేయండి. సురక్షిత నీటితో పాటు వేగంగా సరఫరా అయ్యేలా, లీకేజీలను పర్యవేక్షించడానికి తాజా సాంకేతికతను ఉపయోగించాలి. పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం? ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి మెయింటెనెన్స్ చేయడంతో పాటు ఏలాంటి క్వాలిటీ మెటీరియల్ వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగులు పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

# శ్వేత విప్లవం 2.0 ఆవిష్కరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 19 :** భారత పాడి పరిశ్రమ అభివృద్ధిని మరింత ముం దుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాల ఉత్పాదకతను మరింత పెంచేందుకు 'శ్వేత విప్లవం 2.0'ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. మహిళా సాధికారత, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా దీనికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేపట్టిన మూడు ముఖ్య కార్యక్రమాల్లో ఇదీ ఒకటి. మహిళా రైతులకు సాధికారత కల్పించడం, స్థానిక పాల ఉత్పత్తిని పెంపొందించడం, డెయిరీ మౌలిక సదుపాయాల బలోపేతం, డెయిరీ ఎగుమతులకు ఊతం అందించడమే దీని ప్రధాన లక్ష్యాలు. 'దేశంలో ఎక్కువ మంది మహిళలు పాడి పరిశ్రమలోనే ఉన్నారు. ఒక్క గుజరాత్‌లోనే రూ. 60 వేల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ఈ శ్వేత విప్లవం 2.0 మహిళా సాధికారత పెంచడంతో పాటు పోషకాహార లోపాన్ని నివారించడంలో సహాయపడుతుంది' అని అమిత్ షా పేర్కొన్నారు. గత 70 ఏళ్లుగా దేశంలో సంస్కరణలు ఉన్నప్పటికీ..



సహకార రంగంలో మాత్రం సకాలంలో సంస్కర ణలు చేపట్టలేదని.. దీని ద్వారా ఉపాధి కల్పన జరుగుతుందని షా ఆశాభా వం వ్యక్తం చేశారు. కాగా.. పాల వ్యాపారుల కోసం దేశవ్యాప్తంగా రూపే కిసాన్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చారు. దీంతో పాటు డెయిరీ కో–ఆపరేటివ్ సొసైటీల్లో మైక్రో- ఏటీఎంల ఏర్పాటును అమిత్ షా ప్రారంభించారు. 67,930 ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల కంప్యూటరీకరణ కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను విడుదల చేశారు. శ్వేత విప్లవం 2.0 కింద.. రాబోయే ఐదేళ్లలో డెయిరీ కో–ఆపరేటివ్ సొసైటీల ద్వారా పాల సేకరణను 50 శాతం పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అందు కోసం సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ నిధులు సమకూరుస్తుంది.

# తిరుమల లడ్డూ వివాదం..

**అమరావతి, సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వం హయాంలో తిరుపతి లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్‌డిడిబి సిఎఎల్ఎఫ్ ల్యాబ్ నిర్ధారించిన నివేదికలు బయటకొచ్చాయి. నెయ్యిలో చేప నూనె, పామాయిల్, గొడ్డు మాంసంలో వచ్చే పదార్థాలు కలిపినట్లు తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన ల్యాబ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏపీలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం దుమారం రేపుతోంది. లడ్డూ కోసం వైసీపీ హయాంలో జంతు కొవ్వు వినియోగించారని సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ ప్రకపంనలు రేపాయి. వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్‌డిడిబి సిఎఎల్ఎఫ్ ల్యాబ్ నిర్ధారించింది. జులై 8, 2024న లడ్డూను టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించగా.. ఎన్‌డిడిబి సిఎఎల్ఎఫ్ ల్యాబ్ జులై 17న నివేదిక ఇచ్చింది. అందులో అడ్డూలో వినియోగించిన పదార్థాలను వెల్లడించారు. ఆ ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం లడ్డూలో.. సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, జంతు కొవ్వు, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదిక ఇచ్చింది. కాగా ఎన్‌డిడిబి సిఎఎల్ఎఫ్ ల్యాబ్ కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందింది. ఈ మేరకు ల్యాబ్ రిపోర్ట్‌ను టీడీపీ సీనియర్ నేత ఆనం వెంకటరమణారెడ్డి మీడియాకు అందజేశారు. తిరుమల వెంకన్న స్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కచ్చితంగా సీరియస్ ఎంక్వయిరీ చేస్తామని ఆయన తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించేలా కుంభకోణానికి పాల్పడిన వారు సర్వ నాశనమైపోతారని మండిపడ్డారు. క్వాలిటీ నెయ్యి కేజీ కొనాలంటే రూ. 1000 పైగా ఖర్చవుతుందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.320కి నెయ్యి టెండర్లు పిలిచిందన్నారు. నలుగురికి నెయ్యి టెండర్ కాంట్రాక్టు ఇచ్చారని, క్వాలిటీ నెయ్యి రూ.320కి ఇచ్చేవారు ఎవరైనా ఉన్నారా అని ఆనం వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు.

# ఆర్‌బీఐ వడ్డీరేట్లు తగ్గిస్తుందా..?

(మొదటిపేజీ తరువాయి)

కోరుతున్నారు. అయితే ఇప్పటికే వడ్డీరేట్ల తగ్గింపు అంశంపై ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ తన అభిప్రాయాన్ని తెలిపారు. ఇటీవల సింగపూర్‌లో జరిగిన ఓ సమావేశంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వడ్డీరేట్ల తగ్గింపు విషయంలో తొందరపడబోమని స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని 2–6 శాతం మధ్య ఉంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లోనైనా ద్రవ్యోల్బణాన్ని 4 శాతంగా ఉంచేలా ప్రణాళికలు పాటిస్తున్నామని చెప్పారు. వరుసగా జులై, ఆగస్టు నెలలోనూ ద్రవ్యోల్బణం 4 శాతం కంటే తక్కువగా ఉండడంతో అందుకు అనుగుణంగా మార్కెట్ వర్గాలు వడ్డీరేట్లు తగ్గించా లని కోరుతున్నాయి. 2021–24 మధ్య కాలంలో దేశ జీడీపీ ? సరాసరి 7.5 శాతం వృద్ధి చెందింది. కానీ గత త్రైమాసికంలో ఇది 6.5 శాతంగా ఉంది. సార్వత్రిక ఎన్నికల వల్ల ప్రభుత్వ వ్యయం మందగించడం ఇందుకు ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. 2023 జులై, ఆగస్టుల్లో రిటైల్ ద్రవ్యోల్బణం బేస్ వరుసగా 7.44 శాతం, 6.83 శాతంగా నమోదైంది. దాంతో పోలిస్తే ఇటీవల ద్రవ్యోల్బణం తగ్గుతున్నట్లు కనిపిస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. 2024 జులై, ఆగస్టులో ద్రవ్యోల్బణ గణాంకాలు ఐదేళ్ల కనిష్ట స్థాయిలో (వరుసగా 3.6 శాతం, 3.65 శాతం) నమోదయ్యాయి. రిటైల్ ద్రవ్యోల్బణం 2–4 శాతం వద్ద ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐకి కేంద్రం నిర్దేశిస్తోంది. ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధానానికి ఈ సూచీనే ప్రామాణికంగా ఉండనుంది.

# హోంమంత్రి అనితను కలిసిన నటి జెత్వానీ

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలంటూ హోంమంత్రిని కోరారు. ఈ సందర్భంగా మరోసారి ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలను నటి కాదంబరి జెత్వాని మీడియాకు వెల్లడించారు. నా తల్లిదండ్రులు, అడ్వకేట్‌తో కలిసి ఈరోజు హోంమంత్రిని కలిశా. నాపై వైసీపీ నేతలు ఫాల్స్ కేసు పెట్టారని వివరించా. నాపై తప్పుడు కేసులు పెట్టిన వారిపై చాలా గట్టిగా పోరాటం చేశా. నాకు, నా ఫ్యామిలీకి రక్షణ ఇవ్వాలి. నన్ను వైసీపీ నేతలు మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టారు. నాకు వ్యక్తిగతంగా చాలా నష్టం కలిగించారు. దానికి పరిహారం ఇవ్వాలని అడిగాం. మాకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరా. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు. ప్రభుత్వం, మీడియా మాతో కలిసి పోరాటం చేశారు. ఈ కేసులో పొలిటికల్ ఇన్వాల్వ్‌మెంట్ ఎంత ఉందనేది తెలియదు. అంతా పోలీసుల విచారణలో తేలుతుందని నటి కాదంబరి జెత్వాని తెలిపారు. అనంతరం మీడియాతో న్యాయవాది నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముంబైలో నటి కాదంబరి జెత్వానిపై ఉన్న కేసుపై అక్కడ తేల్చుకుంటారు. ఆమె ఐఫోన్లు 2 సార్లు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారు దానికి సంబంధించిన అలర్ట్‌లు వచ్చాయి. ఐఫోన్లు ఓపెన్ చేయడం కుదరకపోవడంతో దాంట్లో ఉన్న డేటా డిలీట్ చేయాలని చూశారు. ఫోన్ లాక్ ఓపెన్ చేయాలని చూడటంతో నటి కాదంబరి జెత్వానికి మెయిల్ అలెర్ట్ వచ్చింది. ఐఫోన్‌లో సూపర్ సెక్యూరిటీ ఉండటం వల్ల ఫోన్ ఓపెన్ చేయలేకపోయారు. ఈ కేసులో నటి కాదంబరి జెత్వానికి న్యాయం జరగాలి. భారతదేశ చరిత్రలో ఐపీఎస్ అధికారులు ఇన్వాల్వ్ అయినా ఇలాంటి కేస్‌ను ఇప్పటి వరకు చూడలేదు. దుబాయ్‌లో ఉన్న ఆమె బ్రదర్‌కు ఇచ్చిన లుక్‌ఔట్ నోటీసును వెనక్కి తీసుకున్నందుకు ధన్యవాదాలు. ఈ కేసులో పెద్దవాళ్ల పేర్లు ఉన్నాయని విచారణలో తెలిస్తే వారిపైన పోరాటం చేస్తాం. నటి కాదంబరి జెత్వానికి 23 రోజుల బెయిల్ వేయలేదంటే ఈ కేసు గురించి అర్థం చేసుకోవాలి. ఈ కేసులో ఎంత అధికార దుర్వినియోగం జరిగిందో అర్థమవుతోంది. ఆమెకు బెయిల్ వచ్చాక అప్పటి సీపీ కాంతిరాణాను కలిశారు. ఫాల్స్ కేస్ తీసేయాలని అడిగారు. అయితే ఈకేసును తీసేయలేదు' అని న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# తిరుమల పవిత్రతను మనమే కాపాడుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతకు, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి మచ్చతెచ్చేలా ఉన్నాయని, చంద్రబాబు చేసిన ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే.. సెంటిమెంట్ మీద రాజకీయం చేసే ఉద్దేశ్యమే లేకుంటే.. నెయ్యికి బదులు జంతువుల నూనెలు నిజంగా వాడి ఉంటే... తక్షణం ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయాలని షర్మిల డిమాండ్ చేశారు. లేదా సీబీఐతో విచారణ జరిపించాలని అన్నారు. సీఎం చంద్రబాబు తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉండాలని, నిజాలు నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిల చెప్పారు. కాగా వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారంటూ సీఎం చంద్రబాబు బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని ఆరోపించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని నాసిరకంగా మార్చేశారు. ఎన్ని ఫిర్యాదుల చేసినా శ్రీవారి పవిత్రతను దెబ్బ తీశారు. ఎన్నోసార్లు చెప్పాం. అయినా.. తిరుమలలో చాలా దుర్మార్గంగా ప్రవర్తించారు. చివరకు అన్న ప్రసా దంలోనూ నాణ్యత లేకుండా చేశారు. సాక్షాత్తూ స్వామి దగ్గర పెట్టే ప్రసాదం కూడా అపవిత్రం చేశారు. నాసిరకం సరుకులే కాకుండా, లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారు. ఈ రోజు స్వచ్ఛమైన నెయ్యి తెమ్మన్నాం. ప్రక్షాళన చేయమని చెప్పాం. ఇప్పుడు నాణ్యత పెరిగింది. ఇంకా నాణ్యత పెంచుతాం. వేంకటేశ్వరస్వామి మనరాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టం. ఆయన కోసం ప్రపంచం మొత్తం మన దగ్గరకి వస్తోంది. అలాంటప్పుడు తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

# కశ్మీర్‌లో బిజెపిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

మోదీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై మరోసారి ధ్వజమెత్తారు. ఈ కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. విద్యకు దూరమైన మన యువత చేతిలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలు రాళ్లు పెట్టాయి. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మూడు కుటుంబాలు జమ్ము కశ్మీర్‌ను దోచుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని మాట్లాడారు. జమ్ము కశ్మీర్‌ను దోచుకోవటం తమ జన్మ హక్కు అన్నట్లు ఆ మూడు కుటుంబాలు ప్రవర్తిచాయి. మూడు పార్టీలు జమ్ము కశ్మీర్ యువత భవిష్యత్తు నాశనం చేశాయి. ఆ మూడు పార్టీలు కశ్మీర్ యువత చేతికి రాళ్లు ఇచ్చి విధ్వంసాలు సృష్టించేవి.. బీజేపీ మాత్రం పుస్తకాలు, పెన్స్ ఇస్తోందన్నారు. స్కూల్స్‌ను కూడా ఉగ్రవాదులు టార్గెట్ చేశారంటే.. వారు ఎంత ద్వేషంతో ఉన్నారో అర్థం అవుతుంది. ఇప్పుడు జమ్ము కశ్మీర్ యువత చేతిలో రాళ్లు కాదు.. బుక్స్, పెన్నులు కనిపిస్తున్నాయి. ఎయిమ్స్, ఐఐటీ ఏర్పాటు వార్తలు ఇప్పుడు జమ్ములో వినిపిస్తున్నాయి. కశ్మీర్‌లో ఉపాధి అవశాలు లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని మోడీ వివరించారు.

# 21న ఢిల్లీ సిఎంగా అతిషి ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

సెప్టెంబర్ 21న శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. ఆమెతో పాటు ఇతర మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 43 ఏళ్ల అతిషి సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ తర్వాత ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రి కానున్నారు. ఆమె ఆప్‌లో ప్రముఖ నాయకురాలు, మనీష్ సిసోడియా విద్యా మంత్రిగా ఉన్నప్పుడు సలహాదారుగా ఉన్నారు. దేశ రాజధానిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగాన్ని మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని ఆప్ నేతలు తెలిపారు. అతిషి పార్టీ ఆవిర్భవించిన సమయంలోనే చేరారు. ఆ తర్వాత 2013 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో ముసాయిదా కమిటీలో కీలక సభ్యురాలిగా ఉన్నారు. ఆ పార్టీకి అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వంలో చాలా శాఖలకు ఆమె బాధ్యత వహించారు. అంతకు ముందు మాట్లాడిన అతిషి పదవీ విరమణ చేసిన సీఎం అరవింద్ కేజ్రీవాల్ తనపై నమ్మకం ఉంచినందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ ఆయన తన పదవికి రాజీనామా చేసినందుకు బాధగా ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మరికొద్ది నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేజ్రీవాల్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తానని అతిషి అన్నారు. మొదట తాను ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్, తన గురువు అరవింద్ కేజ్రీవాల్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ ఇంత పెద్ద బాధ్యతను నీకే సాధ్యమని తనకు అప్పగించడం పట్ల అతిషి ఆనందం వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియా అరెస్ట్ తర్వాత 2023 మార్చిలో అతిషి ఢిల్లీ క్యాబినెట్‌లో నియమితులయ్యారు. ఈ కేసులో సిసోడియా ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ క్రమంలోనే జాతీయ రాజధానిలో తిరిగి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నందున ఆప్ నేత అయిన అతిషికి ఈ సవాలు చాలా కీలకమని చెప్పవచ్చు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం రాజ్ నివాస్‌లో జరిగే అవకాశం ఉంది.

## చార్లెస్ చాప్లిన్ అంతటి పేరు గడిచిన తెలుగు చిత్రసీమ హాస్యనటులు రేలంగి వెంకట్రామయ్య

**సినీ నటులు,పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్....**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 19 ( ఆంధ్రపత్రిక):** ప్రపంచ హాస్యనటులు చార్లెస్ చాప్లిన్ అంతటి పేరు గడిచిన తెలుగు చిత్రసీమ హాస్యనటులు రేలంగి వెంకట్రామయ్య అని మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. గౌడ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోదావరి గట్టున గౌతమీ నందనవనం పార్కు లో ఏర్పాటు చేసిన సినీ నటులు,పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ప్రపంచ హాస్యనటుల రేలంగి వెంకట్రామయ్య ఒకరిని అన్నారు. ఆయన విగ్రహాన్ని గోదావరి తీరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమే అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాలలో గౌడ శెట్టిబలిజ సంఘీయులు పైకి రావాలని ఆకాంక్షించారు. గోదావరి తీరంలో ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు చేశారని రేలంగి వెంకట్రామయ్య విగ్రహం ఏర్పాటు ప్రత్యేకత సంతరించుకుందని అన్నారు. తెలుగు చిత్ర సినిమాలో హాస్య నటుడిగా నటించి ప్రపంచంలోనే పేరు గడించిన మహోన్నత వ్యక్తి పద్మశ్రీ రేలంగి వెంకటరామయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా గౌడ శెట్టి బలిజ సంక్షేమ సంఘం నాయకులు మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్‌ను సత్కరించారు.

## రెహమాన్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 19 (ఆంధ్ర పత్రిక):** 20వ తేదీ నుండి 45 రోజులపాటు క్వారి ఏరియా మైదానం లో నిర్వహించనున్న రెహమాన్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను శుక్రవారం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి వాస్ మాట్లాడుతూ నగర వాసు లహల్లాదం కోసం రెహమాన్ ట్రేడ్ పేయర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులకు అన్ని అనుమతులు ఇప్పించా మన్నారు. రెహమాన్ ట్రేడ్ పెయిర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు షేక్ అబ్దుల్ మొహిద్దీన్ ఖాన్ మాట్లాడుతూ, ఈ ఎగ్జిబిషన్లో జయంట్ వీల్ ,డ్రాగన్ ట్రైను, బేబీ ట్రైను, కార్లు, మోటార్ సైకిల్ రైడింగ్, వస్త్ర, తిను బండారాల స్టాల్స్, ఇంకా ఎన్నో ప్రదర్శనలు ఉన్నాయన్నారు. సమావేశంలో మొఖమాటి సత్యనారాయణ, చింతకాయల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా

**నిర్మాణం నిలుపుదల చేయాలని ఆదివాసి సంఘం డిమాండ్**



**డుంబ్రిగూడ, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక ):** మండలంలోని అరకు పంచాయతీ గ్రామంలోని నేరేడువలస లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి బహిరంగ నిర్మాణం చేపడుతున్నారని, తక్షణమే అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు తాగిడుంబు,కార్యదర్శి టి. సూర్యనారాయణలు గురువారం స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు పంచాయతీ నేరేడు వలస గ్రామంలోని నేషనల్ హైవే 516 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పాత పోలీస్ స్టేషన్ కి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా ఆక్రమించుకొని నిర్మాణం చేపడుతున్న పంచాయతీ అధికారులు గానీ రెవిన్యూ శాఖకు కంట పడకపోవడం చాలా దారుణం అన్నారు. కొంతమంది గిరిజనేతరులు బినామీ పేర్లతో ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా పూర్తిస్థాయి దుకాణాలు పెద్ద పెద్ద భవంతులు నిర్మాణాలు చేసుకుంటూ 1/ 70 చట్టాన్ని పూర్తిగా నీరుగారిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/ 70 చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు గిరిజన నేతరు లకు ఏ విధంగా నిర్మాణాలకు అనుమతిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా ఉం దని వారు చెప్పారు. అసలు అరకు పంచాయతీలో రెవెన్యూ శాఖ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి ఉన్నట్టా.. లేనట్టా... అని వారు ప్రశ్నిస్తున్నారు. ఎంతోమంది స్థానిక గిరిజనులకు నివాస గృహాలు నిర్మించుకునేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతూ ఉంటే గిరిజ నేతరు లకు ప్రభుత్వ స్థలాలే కే అనుమతులు ఇస్తూ నిర్మాణాలకు అధికారులు ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజనేతురుల అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్న పంచాయతీ

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త మృతి



**కోరుకొండ, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం కాపవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పందుల్ల దుర్గారావు ఆకస్మిక మృతి సమాచారం తెలుసుకున్న వైస్సార్సీపీ సీజీసీ మెంబెర్ జక్కంపూడి విజయలక్ష్మి కాపవరం గ్రామానికి చేరుకుని దుర్గారావు మృతదేహం వద్ద అంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా కోరుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించారు. నిడమానూరి నాగేశ్వరరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను, ఐశెట్టి సుబ్బారావు ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కొండ నాగమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, రెడ్లం రాంబాబు మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జక్కంపూడి విజయలక్ష్మి వెంట వైస్సార్సీపీ నాయకులు బొరుసు బద్రి, వాకా నరసింహరావు, బొండాడ చందు పలువురు నాయకులు పరామర్శించిన వారిలో వున్నారు.

# పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం

**తిరువూరు సీడీపీఓ జి.సత్యవతి**



**తిరువూరు సెప్టెంబరు 19( ఆంధ్రపత్రిక):** అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణీలు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తిరువూరు సీడీపీఓ జి సత్యవతి గురువారం పేర్కొన్నారు. ఐసీడీఎస్ తిరువూరు ప్రాజెక్ట్ పరిధిలోని 12, 13, 14, 15 వార్డుల్లోని ఎంపీఆర్ స్ట్రీట్, బోయబజారు, యాదవ బజార్, వడ్డెర బజార్ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవాల సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా రులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతాలు, బాల్యవివాహాల నిర్మూలన, బేటి బచావో బేటి పడావో, పర్యావరణం కిచెన్ గార్డెన్, అనుబంధ పోషకాహారం పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషకాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన లోపంతో గర్భిణులు, చిన్నారులు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల అనేక రుగ్మతలకు గురవుతున్నారన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం, మాత శిశు మరణాల రేటు తగ్గించడం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అధిక పోషక విలువలతో కూడిన ఆహారం అందించడమే కాకుండా పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామనిజి. సత్యవతి పేర్కొన్నారు. అంగన్వాడీల్లో అందించే పోషకాహారం సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పోషకాహారం ఆవశ్యకతను వివరిస్తూ ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎన్ రాజేశ్వరి, టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేటర్ సీ హెచ్ రమేష్, హెల్త్ సెక్రటరీలు పీ రమాదేవి, ఎం సువర్ణరాణి, ఎం ఎస్ కే, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## చీమలపాడు ఏఏ ఎం టి కే దర్బార్‌లో షరీఫ్‌లో ఘనంగా హుజూర్ హజరత్ సర్కార్ ఖ్వాజా ఖుతుబుద్దీన్ భక్తి యార్ జెండా గంధ మహెూత్సవం



**ఎ.కొండూరు సెప్టెంబరు 19(ఆంధ్రపత్రిక):** హుజూర్ హజరత్ సర్కార్ ఖ్వాజా ఖుతుబుద్దీన్ భక్తి యార్ కాకి (ర.హు) జెండా గంధ మహెూత్సవం చీమలపాడు ఏఏ ఎం టీ కే దర్బార్ షరీఫ్ లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. దర్బార్ షరీఫ్ లో వందలాది మంది బాబా భక్తులు పాల్గొన్నారు. దర్బార్ షరీఫ్ లో వందలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దర్బార్ షరీఫ్ కి తరలివచ్చిన వందలాది బాబా భక్తులు బాబా కు ఇత్తార్ పూలు చాదర్ సమర్పించి బాబా ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు శిల్పి దైవాజ్ఞ మొహమ్మద్ జాఫర్ సాదిఖ్,పీర్ జాదా ఏ ఏ ఎం టి కే దర్బార్ పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహిద్దీన్, విజయనగరం షహిన్షా ఖాదరీ బాబా దర్గా పీఠాధిపతి ఖాలీలుల్లా షరీఫ్,తాజ్ ఖాదర్ బాబు, బొగ్దాద్,టి కిరణ్, కంబాల బసివిరెడ్డి, షేక్ బాబు సాబ్, టి నాగేంద్రం, సిహెచ్ రంగ రావు, డి నారాయణ, ఏ వాసు, బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధి కృషి చేస్తా



**వినుకొండ సెప్టెంబరు 19(ఆంధ్రపత్రిక):** పురపాలక సంఘం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు, స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆంధ్ర పత్రిక న్యూస్ తో ఆయన మాట్లాడారు వ్యాపార స్థలాలు అధికారికంగా ఉన్న ప్రాంతాలలో డ్రైనేజీ కాలువలలోను ఆక్రమించుకోవడం కనిపించిందని ముఖ్యంగా కారంపూడి రోడ్డు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఇప్పటికే వీటిపై కొంత నిర్ణయం చేసినట్లు చెప్పారు ఫ్లెక్సీలను ప్రింట్ చేసే నా వారికి అలాగే ఫ్లెక్సీ వేయించుకున్న వారికి ఇద్దరికీ నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు డివైడర్లు మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా న్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని వివరించారు దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులు శానిటేషన్ అధికారులు పర్యవేక్షణ డ్రైనేజీ పై ఉన్న ఆక్రమణాలను తొలగింపునకు త్వరలోనే చర్యలు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి షాపులు ముందు షాపులు ఏర్పాటు చేయటం విరుద్ధం మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ నరసరావుపేట రోడ్డు మార్కాపురం రోడ్డు ప్రాంతాలలో అత్యధికంగా కూడా ఉంటుందని డ్రైనేజీ ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించారు డ్రైనేజీ ఇలా ఆక్రమణలు తెలిపారు పట్టణం వాళ్ళు వర్షాలు పడిన సమయంలో మురుగునీరు డ్రైనేజీల పైకి ఎల్లల్లోకి వచ్చే అవకాశం ఉందన్న డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలు తొలగింపు పై దృష్టి పెట్టమన్నట్లు వివరించారు జరిగిన ఆక్రమణలు శాశ్వతమైనవి లేక తాతకాలకమైనవై అనేవి కూడా గుర్తించడం జరుగుతుందన్నారు ఆక్రమణలకు నోటీసులు ఇచ్చి ప్రత్యేక బృందం ద్వారా వాటిని తొలగించడం జరుగుతుందని వివరించారు షాపులు ముందు షాపులు అద్దెలకు ఇస్తున్నారని ఇది చట్ట విరుద్ధమైనవి ఎండిఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ ల ఇతరులకు అద్దెలకు ఇవ్వడాన్ని గుర్తించామని ఇదే విధంగా పట్టణంలోనే అనేక చోట్ల వ్యాపారాలు షాపులు ముందు షాపులు ఏర్పాటు చేసి అద్దెలకు ఇచ్చి ట్రాఫిక్కు కు అంతరాయం కలిగిస్తున్నరని చెప్పారు పట్టణం లోనే రహదారులు మధ్యలో ఉన్న డివైడర్లు ఫక్సీలను ఏర్పా టు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు కూడా ఉంటుందని తెలిపారు పట్టణం పరిధిలోనే సుమారు 600 షాపులు వరకు లైసెన్సులు లేకుండా వ్యాపారాలు చేయడాన్ని గుర్తించామని వీటిపై సర్వే చేస్తామన్నారు పట్టణంలోనే పందులు సంచారనపై యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు స్వచ్ఛంద సేవ స్థలం ముందుకు వచ్చి గోశాల ఏర్పాటుకు సహకరిస్తే ఎమ్మెల్యే చొరవతో స్థలాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు ఆవులు ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో యజమానులు వాటిని బయటకు వదలకుండా కట్ట చేసుకోవాలన్నారు దీనిపై దండోరా వేయిస్తామని అప్పటికి ఆవులు సంచారనా నియంత్రంచేందుకు యజమానులు చర్యలు తీసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు ప్రజలు సహకారం ఇస్తేనే పట్టణంలో నెలకొన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని కమిషనర్ వివరించారు.

# పార్లమెంట్ హాలులో ఏచూరి విగ్రహం ఏర్పాటు చేయాలి

**కాకినాడ జిల్లాలో నెలకొల్పే విమానాశ్రయంకు సీతారాం పేరు పెట్టాలి**

**బి సంస్మరణ సభలో ఘన నివాళులు**




**కాకినాడ, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** కాకినాడ ఆత్మబంధువు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్య సభ సభ్యులు ఏచూరి సీతారాం సంస్మరణ సభ గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట రెవిన్యూ ఎంప్లాయిస్ కార్యాలయ హాలులో జరిగింది. పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం కన్వీనర్ ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు సభను ఏర్పాటు చేశారు. కో కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్ సభను నిర్వహించారు. సీతారాం ఏచూరి జాతీయ సమగ్రతకు ప్రతీకగా ప్రజాస్వామ్య ప్రగతికి వారధిగా వామపక్షాల ఉద్యమ సారథిగా యువ తరాలకు ఆదర్శంగా నిలిచిన సువర్ణ జీవితమని సభ నివాళులర్పించింది. సీతారాం కాంస్య విగ్రహాన్ని పార్లమెంట్ హాలులో ఏర్పాటు చేసి కాకినాడ జిల్లాలో నెలకొల్పే విమానాశ్రయానికి నామకరణం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ సభ తీర్మానం చేసింది. అతిథులుగా జెఎన్టియుకె ప్రొఫెసర్ ఆలపాటి శ్రీనివాస్, ప్రముఖ రచయిత గొడవర్తి సత్యమూర్తి, తెలుగుదేశం, కాంగ్రెస్, వైసీపీ, జనసేన, సిపిఐ, సిపిఐ న్యూ డెమోక్రసీ లిబరేషన్, ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులతో బాటుగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీరక చంద్రశేఖర్, మాజీ మేయర్లు సుంకర పావనీ, సుంకర శివ ప్రసన్న, జవహర్ ఆలీ, జాన్ జోసఫ్,

పేపకాయల రామకృష్ణ, జల్లూరి వేంకటేశ్వర్లు, తాటిపాక మధు, మోర్తా రాజ శేఖర్, హసన్ షరీఫ్, తిరు మలశెట్టి నాగేశ్వరరావు , దువ్వ శేషబాబ్జీ, పెద్దింశెట్టి రామ కృష్ణ, కుక్కల పోతు రాజు, టి రాజా, కొండ, యుటిఎఫ్ రమణ, తాళ్లూరి రాజు, కాళ్ళ కృష్ణ మోహన్, గదుల సాయిబాబా, జోగా అప్పారావు, అనపర్తి ఏడుకొం డలు, కోలా ఎల్లారావు, అహ్మద్ సులేమాన్, సిద్ధాంతుల కొండబాబు, పిల్లి రవి కుమార్, గదుల నాగేశ్వరరావు, జోగా అప్పారావు, ఉదయ భాస్కర్, సుబ్బరాజు, చేయూత రవి, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించిన ప్రముఖులు ఏచూరితో ఉన్న అనుబంధాన్ని సభికులకు తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మహెూత్సవం



**వేటపాలెం, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం ఐసిడిఎస్ పరిధిలోని పందిళ్ళపల్లి సెక్టార్ లో గురువారం పౌష్టికాహార మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ ఎం సుచిత్ర మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించి వ్యాధి నిరోధక శక్తి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. తృణధాన్యాలు ఉపయోగించడం వలన కలిగే ఉపయోగాలను తెలిపారు. తృణధాన్యాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఇవి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందిస్తాయని తెలిపారు. అనంతరం పలువురు మహిళలకు శ్రీమంతం, అన్నప్రాసన నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి బాల సంజీవని కిట్లు, బాలామృతం, బియ్యం, కందిపప్పు, నూనె, పాలు, గుడ్లు, మొదలైనవి గర్భవతులకు బాలింతలకు ఇవ్వడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ పుష్పవల్లి, హెచ్ వి ఇమాంబి, ఏఎన్ఎం విజయకుమారి, ఎంఎస్ కె గాయత్రి, భవాని, అంగన్వాడి కార్యకర్తలు ఎస్ పద్మ, పి సుజాత, హెప్సిబా, షియోన్ కుమారి, షకీలా తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం



**అద్దంకి, సెప్టెంబర్ 19(ఆంధ్రపత్రిక):** గురువారం పట్టణంలో గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ అత్తులూరి రమేష్ మాట్లాడుతూ మెయిన్ బజార్ లోని పాత ఆంధ్ర బ్యాంకు వద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు రోజుకు ఒక కార్యక్రమం చొప్పున 12 రోజులు వినాయకునికి పూజా కార్యక్రమాల నిర్వహించామని ప్రతిరోజు సాయంత్రం బాలికలకు మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు విజ్ఞానం వినయం సకల జనులకు ప్రతీక గణనాథుడు విఘ్నాలను తొలగించి అభిష్టాలను నెరవేర్చే పూజ్యుడు గణేష్ దని ఆయన చల్లని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి సౌభాగ్యం చేకూరాలని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరారు అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరుగుతు ందని విద్యుత్ దీపాలు డీజేలు తీర్మార్లు డప్పు కళాకారులు వేషదారులతో అంగరంగ వైభవంగా అద్దంకి పట్టణంలో పురవీధుల్లో తిరుగుతూ చివరిగా తిమ్మాయపాలెం బ్రిడ్జి వద్ద గుండ్లకమ్మ నది తీరంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన గణేష్ యూత్ ఫోర్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

### పశుసంవర్ధ శాఖ జాయింట్ డైరెక్టర్ అద్దంకి రాక

**అద్దంకి, సెప్టెంబర్ 19(ఆంధ్రపత్రిక):** పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బి వేణుగోపాల్ పట్టణంలోని రామ్ నగర్ లో పశుపోషకుల కేంద్రం వద్ద జరిగే ఉదయం 11 గంటలకు సమావేశానికి వస్తున్నారని అద్దంకి పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ మోహన్ రావు తెలిపారు ఈ రివ్యూ మీటింగ్ కు డివిజన్ లోని పశువు సంవర్ధక శాఖ డాక్టర్లు సిబ్బంది గోపాల మిత్రులు తదితరులు హాజరు కావాలని కోరారు.

## 27న చెత్తతో నిడదవోలు మున్సిపల్ కార్యాలయం ముట్టడి



**నిడదవోలు, సెప్టెంబర్19 (ఆంధ్ర పత్రిక) :** నిడదవోలు పట్టణంలో స్థానిక సంత మార్కెట్ వద్ద ఉన్న అనధికారిక డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు జువ్వల రాంబాబు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. జువ్వల రాంబాబు మాట్లాడుతూ స్థానిక సంత మార్కెట్ చుట్టూ ప్రక్కల పేద మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారని ప్రక్కనే ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఉందని ఈ ప్రాంతంలో మున్సిపల్ సిబ్బంది అనధికారికంగా చెత్తను వేస్తుండటంతో అది కుళ్ళి దుర్గంధం వెదజల్లుతోందని ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని అదేవిధంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు కూడా కొత్త వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అనధికారిక డంపింగ్ యార్డ్ను తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని రాంబాబు ఆవేదనను వ్యక్తం చేశారు. అందు వలన ఈ నెల 27వ తేదీ లోగా డంపింగ్ యార్డ్ ను తొలగించకపోతే అదే డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తతో మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజలందరితో కలసి ముట్టడిస్తామని రాంబాబు తెలిపారు. అలాగే ఈ ముట్టడిలో ప్రజల శ్రేయస్సు కోరే ప్రజలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అధికారులకు తగిన గుణపాఠం చెప్పాలని రాంబాబు పట్టణ ప్రజలను కోరారు.

### ఇది మంచి ప్రభుత్వం వంద రోజుల పనితీరే నిదర్శనం

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగకేశవరావు**



**కోరుకొండ, సెప్టెంబర్ 19 (ఆంధ్ర పత్రిక) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ, వంద రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వంగా గుర్తిపు తెచ్చుకుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగ కేశవరావు అన్నారు. బూరుగుపూడిలో గురువారం ఆయన మాట్లాడుతూ, ఈప్రభుత్వం 100 రోజుల్లోనే మంచి ప్రభుత్వంగా నిరూపించుకుందని, ప్రజల మెచ్చిన కొన్ని అంశాలు మీముందు ఉంచుతున్నామని నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం, ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి వృద్ధులకు 4,000 పింఛన్ ప్రతినెల ఒకటో తారీఖున అందించడం, ప్రతి నెల ఒకటో తారీఖునే ఉద్యోగుల జీతాలు, అన్నదాతలకు ధాన్యం కొనుగోలు బాకీలు, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడం, పేదల కోసం ఐదు రూపాయలకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం, దీపావళి నుంచి ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నట్టు తెలిపారు. అన్నదాతలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, విజయవాడలో వరదలకు 10 రోజులపాటు నిద్రలేని రాత్రులతో ప్రజలకు సేవ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఇది మంచి ప్రభుత్వం అనిపించుకోవడానికి ఇదే నిదర్శనం అని కేశవరావు తెలిపారు. ఈసందర్భంగా ఎన్ డి ఏ ప్రభుంనికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజెపీ నాయకత్వానికి, స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి,లకు మంచి ప్రభుత్వంలో సేవలందిస్తున్న అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యవహారిక భాషను ప్రవేశ పెట్టిన తాపి ధర్మా రావు

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప సెప్టెంబర్ 19 ( ఆంధ్ర పత్రిక) : దిన, వార,పక్ష,మాసపత్రికల్లో తొలిసారిగా వ్యవహారిక భాషను ప్రవేశపెట్టిన గౌరవం తాపీ ధర్మారావుకే దక్కుతుందని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిఅన్నారు. గురువారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు తాపీ ధర్మారావు 138వ జయంతిని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తాపీవారు వేసిన పునాదుల పైనే నేటి పత్రికా రచన ఎంతో ఉన్నత స్థాయిలో నిలిచిందని, అందుకు చిహ్నంగా ఆయన పుట్టినరోజును తెలుగు మాధ్యమాల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రముఖ అవధాని మాడుగుల శివ శ్రీ శర్మ ప్రసంగిస్తూ ధర్మారావు మనోజ్ఞమైన విజయ విలాస కావ్యానికి హృదయోల్లాసం అనే పేరుతో మనోజ్ఞమైన వ్యాఖ్యానం చేశారని,ప్రాచీన కావ్యాలు ఎలా చదవాలో పాఠకులకు బోధపడే ఉపకరణం ఆ గ్రంథమని అన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ దేవాలయాల మీద బూతు బొమ్మలు ఎందుకు?, పాతపాళి,కొత్త పాళీ,సాహిత్య మొర్మరాలు,పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు,ఇనుప కచ్చడాలు మొదలైన ప్రసిద్ధ గ్రంథాలు రాశారన్నారు. కల్లూరు బాల ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ రైతుబిడ్డ, ఇల్లాలు, ద్రోహి, దీక్ష, కీలుగుఱ్ఱం మొదలైన 40 సినిమాలకు పైగా స్క్రిప్టు,పాటలు రాశారన్నారు. కార్యక్రమంలో జీవ కళ సత్యనారాయణ, నాటక కర్త నాగరాజు, రంగస్థల కళాకారులు ఏవీఎస్ రాజు, మండల మురళి, దేవరశెట్టి గంగయ్య, దాసరి ప్రకాశం, బాల ఓబయ్య, తపలిస్టు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 68 వ రాష్ట్ర ఉన్నత పాఠశాల క్రీడల పోటీలను విజయవంతం చేయండి

### మండల కోఆర్డినేటర్.వై మద్దిలేటి



**దేవనకొండ సెప్టెంబర్ 19 (ఆంధ్ర పత్రిక)** మండల స్థాయి క్రీడా పోటీలను దేవనకొండ మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 68వ రాష్ట్ర ఉన్నత పాఠశాల క్రీడల ఫెడరేషన్ ఆధ్వర్యంలోఈనెల 20/09/24 శుక్రవారం రోజున సెలక్షన్ నిర్వహిస్తామని మండల కోఆర్డినేటర్ వై మద్దిలేటి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ నందు అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ బ్యాట్మెంటన్(సెటిల్ ),చెస్, వాలీబాల్ ,యోగ, ఆటలలో పాల్గొని అవకాశం ఉంటుందని మండల స్థాయిలోగెలుపొందిన టీం లను తాలూకస్థాయి లలో ఈ నెల 23,24,25 తేదీలలో క్రీడల పోటీలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండలంలోని ఫిజికల్ డైరెక్టర్లు టి రామచంద్ర,( కోటకొండ), శ్రీలత (పీ.డీ) కప్పట్రాళ్ల, వీణా తిర్నేకల్, కే.జీ.బి.వి లీలావతి పి యి.టి లు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్

**బద్వేలు సెప్టెంబర్19(ఆంధ్రపత్రిక):** మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఈనెల 21.9.2024 వ తేదీన బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల నందు అండర్ 14 మరియు అండర్ 17 బాలురు మరియు బాలికలకు ఈ క్రింది క్రీడాంశాల యందు అనగా కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, చెస్, యోగ, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ నందు మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని బాలుర ఉన్నత ప్రధానోపాధ్యాయులు జి.వెంకట సుబ్బారెడ్డి మరియు మండల స్పోర్ట్స్ కన్వీనర్ ఎన్.కొండయ్య లు తెలియజేశారు. కనుక మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పిఇటిలు అందరు వారి వారి పిల్లల యొక్క వివరాలను ఆన్లైన్ నందు నమోదు చేసుకొని 21వ తేదీ ఉదయం 9 గంటలకు బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకుని పై గేమ్స్ లో పాల్గొనాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పీడీ లు సి.నాగేశ్వరరావు ఏ.మహబూ బూబ్ బాషా,ఎస్.బాలయ్య యోగి వేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఉపాధ్యాయులు పెసల నారాయణ, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు స్కూల్ అటెండెన్స్ యాప్ నందు వివరాలు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు. వివరాలకు 7287953961 అను ఫోన్ నంబర్ కు కాల్ చేసి సంప్రదించాలని తెలిపారు.

# బిజెపి పాలనకు చరమగీతం పాడాలి

## ఎన్ డి విజయ జ్యోతి, టికే అప్జల్ ఖాన్

కడప (ఆంధ్ర పత్రిక) సెప్టెంబర్ 19: న్యూస్: కేంద్రం లోని బిజెపి మతో న్మాద అరాచక పాలనకు చరమ గీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి అన్నారు రాహుల్ గాంధి పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసన గా గురువారం స్థానిక పాత రిమ్స్ దగ్గర ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆ పార్టీ నగర అధ్యక్షులు టి కే అప్జల్ ఖాన్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు బిజెపి, నరేంద్ర మోడీ అమిత్ షా లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్పీ కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యాలయం ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తమ యువ నేత రాహుల్ గాంధీని తీవ్రవాది అనడం దొంగే దొంగ దొంగ అన్నచందంగా ఉందని ఎద్దేవా చేశారు రాహుల్ నాయనమ్మ ఇందిరాగాంధీ నాన్న రాజీవ్ గాంధీ ఇద్దరూ




దేశం కోసం దేశ ప్రజల కోసం తీవ్రవాదుల చేతుల్లో బలి అయ్యారని గుర్తు చేశారు ఈ విషయం బీజేపీ కి తెలిసినప్పటికీ తేలు కుట్టిన దొంగలా తమ పార్టీ నాయకులపై విమర్శలు చేయడం విడ్డూరమ న్నారు రాహుల్ గాంధీ ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడని కొనియాడారు అసలు రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు కూడా బీజేపీ కి లేదని స్పష్టం చేశారు బీజేపీ అంటే మతతత్వ, మత చిచ్చు మత తీవ్రవాదుల పార్టీగా అభివర్ణించారు లౌకిక, ప్రజాస్వామ్య భారత దేశంలోమతాలమధ్యచిచ్చుపెట్టి .అందులో చలి కాచుకోవాలనే సిద్ధాంతం బిజెపీదని మండిపడ్డారు ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బీజేపీ తీవ్రవాదానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు దేశంలో ని అణగారిన వర్గాలను అణగదొక్కి ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడం దేనికి సంకేతమన్నారు దేశంలో రిజర్వేషన్లకు గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదని దుయ్యబ ట్టారు మసీదులు, చర్చి ల మీదనే కాకుండా క్రిస్టియన్లు, ముస్లీం లను ఊచ కోత కోసిన టెర్రరిస్టు పార్టీ ఈ బీజేపీ కాదా ? వారు ప్రశ్నించారు ముస్లీం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం టెర్రరిజం కాదా అన్నారు ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు బండి జకరయ్య, ఎస్ ఏ సత్తార్, ధృవ కుమార్ రెడ్డి, మహమ్మద్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ కి బిజెపి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

### జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి

**కడప సెప్టెంబర్ 19:(ఆంధ్ర పత్రిక)** కేంద్ర బిజెపి ప్రభుత్వం గద్దె దిగేవరకు ఉద్యమం ఆగదని తమ కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్లమెంట్ ప్రతిపక్ష నేత,రాహుల్ గాంధీకి బిజెపి భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి డిమాండ్ చేశారు గురువారం స్థానిక పాత రిమ్స్ దగ్గర ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు టి కే అప్జల్ ఖాన్ ఆద్వర్యంలో బారీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన విజయ జ్యోతి బిజెపి ప్రభుత్వం, ఆపార్టీ నేతల పై తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు శివ సేన బిజెపి నాయకులు రాహుల్ గాంధీని చంపాలని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు బిజెపి, శివ సేన నాయకులు ఇంత ఆటవికంగా మాట్లాడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , అమిత్ షా లు పట్టించుకోక పోవడం శోచనీయమ న్నారు ఎందుకంటే ఇదంతా వారిద్దరి డైరెక్షన్ లోనే జరుగుతోం దని నిప్పులు చెరిగారు ఇలాంటి మాటలను, బిజెపి దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు విద్వేష పూరిత మాటలపై న్యాయ స్థానాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు దేశంలో ఎవరు తీవ్రవాదులు- ఏది తీవ్ర వాదం అనేది ప్రజలు తెలుసు కుంటు న్నారని చెప్పారు దేశంలో



అట్టడుగు వర్గాల వారు 90 శాతం మంది ప్రజలు ఉన్నారని వారికి అభివృద్ధి లో వాట లేదా అని రాహుల్ గాంధీ ప్రశ్నించడం తీవ్రవాదమా ? అని హితవు పలికారు అంతే కాకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండాలని చెప్పడం తీవ్రవాదమా ? అని ప్రశ్నించారు- ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు అనంతరం అప్జల్ ఖాన్ మాట్లాడుతూ బిజెపి అరాచక మతోన్మాద పార్టీ అనడానికి ఇది నిదర్శనం కాదా? ప్రశ్నించారు అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు ఈ దేశంలో రిజర్వేషన్లకు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు బీజేపీ రాహుల్ గాంధీకి భయపడుతోందని చెప్పడానికి ఇలాంటి మాటలే ఉదాహరణ అని చెప్పారు అనంతరం జిల్లా ఎస్పీ కి వారు పిర్యాదు చేశారు ఈ కార్యక్రమం లో మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ సత్తార్, పులివెందుల నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి ధ్రువ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు కృష్ణారెడ్డి, గంగయ్య, పిడి సంజయ్ కాంత, హరిప్రసాద్, సుశీల్ కుమార్, పుల్లయ్య, శ్యామలమ్మ, వెంకటరమణ, ఆసిఫ్ ఖాన్ కుళ్లాయప్ప హమీద్, రహమతుల్లా ఖాన్, హబీబుల్లా, పెనుబాల విక్కి, అరుణ్ కుమార్ సాయి షేక్ కమల్ భాష తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్



**కడప సెప్టెంబర్ 19(ఆంధ్ర పత్రిక):** యోగి వేమన యూనివర్సిటీ లో పనిచేస్తున్న అవినీతి అధికారుల పై వేటు తప్పదని టిఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ అన్నారు గురువారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత ప్రభుత్వం లో ఎంతో అవినీతి జరిగిందని వైవీ యూ లో ఉన్న ఉద్యోగులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు యూని వర్సిటీ లో 10% శాతం మంది నాన్ టీచింగ్ ఉద్యోగులు వైసిపి కి అనుకూలంగా ఉన్నారని చెప్పారు వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ల పై చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు యూని వర్సిటీ పారదర్శకంగా వ్యవహ రించాలని కోరారు. విద్యార్థులనుం చి అధిక ఫీజులు వసూలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు వైవీ యూ లో జరుగుతున్న నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకుంటామని చెప్పారు యూనివర్సిటీ పాలనా యంత్రాంగం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని హితవు పలికారు పరిస్థితి ఇలాగే ఉంటే విద్యార్థులతో ఉద్యమం తప్పదని హెచ్చరించారు అనంతరం వైవీ యూ స్కాలర్ అమృత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా గా తీర్చి దిద్దాల్సిన వైవీ యూ పాలనా యంత్రాంగం అధిక ఫీజుల పేరుతో వేధించడం సరి కాదన్నారు ఈ సమావేశంలో యూనివర్సిటీ ప్రెసిడెంట్ భరత్, జనరల్ సెక్రటరీ ఎస్ అచ్యుత కుమార్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు అక్షయ కుమార్ రెడ్డి, ఫరీద్, అరవింద్, ఉమర్ భాషా తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన

## బ్రహ్మం గారి మఠం గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు పి.జీవమ్మ

**మైదుకూరు సెప్టెంబర్19(ఆంధ్రపత్రిక):** కడప జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 15 రోజులు పాటు జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల "వాల్ పోస్టర్" శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో బ్రహ్మం గారి మఠం గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు పి . జీవమ్మ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా బ్రహ్మం గారి మఠం గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు పి . జీవమ్మ మాట్లాడుతూ ఎక్కువగా యువత సరదాల కోసం గంజాయి మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తమ మండల పరిధిలోని ఎక్కడైనా గాని



అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మిన మరియు సేవించిన వారి పై చర్యలు తీసుకోవడానికి సహకరిస్తానని అన్నారు మండల పరిధిలో ఎవరైనా గానీ అక్రమంగా గంజాయి మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలు అమ్మిన మరియు తీసుకున్నా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం అందిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారనీ తెలిపారు

చేయి చేయి కలిపి మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో..... శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం చారిటబుల్ ట్రస్టు టీం.. ల్యాబ్ టెక్నీషియన్ డీ . కుమార్, ఫార్మసిస్ట్ పి.ఎస్తేరు రాణి సి.డబ్ల్యూ.ఎల్ ప్రేమ కుమారి,సుదర్శన్ లు పాల్గొన్నారు



## సీతారాం ఏచూరి ఆశయ సాధనలు సాధించడమే నిజమైన నివాళులు

### సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

**దేవనకొండ సెప్టెంబర్ 19 ఆంధ్ర పత్రిక** భారత దేశ రాజకీయాల్లో పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,మాజీ విద్యార్థి సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ ఉచ్చిరప్ప, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు సిపిఐ మండల కార్యదర్శి నరసరావు మాజీ రైతు సంఘం నాయకులు ఉప్పర నరసప్ప లు పేర్కొన్నారు. దేవనకొండ మండల కేంద్రంలో గురువారం రోజున సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ స్థానిక ముగితాత ఆవరణలో జరిగింది. పార్టీ జిల్లా నాయకులు బి వీర శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు సీతారాం ఏచూరి అని రాజకీయాలు ఏమైనా సమస్యల ప్రతిపాదికన చట్టసభల్లోను అదేవిధంగా పార్లమెంట్ బయట అణగారిన వర్గాల కోసం భారత రాజ్యాంగ విలువలు కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణకై కట్టుబడి పని చేశారని పేర్కొన్నారు సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన దళిత గిరిజన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడినడ వ్యక్తి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే జేఎన్టీయూ నాయకుడిగా ఇందిరా గాంధీ ని నిలదీసి వీసీ పదవికి రాజీనామా చేయించారని, విద్యార్థి నాయకుడిగా అందరికీ విద్యానదించాలనే పోరాటాన్ని దేశవ్యాప్తం చేశాడని పేర్కొన్నారు తదనంతర రోజుల్లో ప్రజా నాయకుడిగా తిరుగులేని నేతగా ఎదిగాడని భారతదేశ మౌలిక పరిస్థితులు సాంప్రదాయాలను అర్థం చేసుకొని దేశ ప్రజానీకానికి తగ్గట్టు చట్టాలు ఉండాలని పోరాడిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు కమ్యూనిస్టు పార్టీలో మూడు తరాల వ్యక్తులతో పనిచేసిన సీతారాం తన మేధస్సునంత ఉపయోగించి భారతదేశానికి విశేష సేవ అందించారని అనేక రైతాంగ కార్మిక విద్యార్థి యువజన ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని విజయాలు సాధించారని పేర్కొన్నారు. భారతదేశంలోని కాకుండా ప్రపంచవ్యాప్తంగా మంచి దౌత్యవ్యక్త గా వివాదాల పరిష్కారకునిగా భారతదేశ ప్రతిష్ట ను ఇనుమడింప చేశారని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి ఆయన ఆశయాలు ముందుకు తీసుకోవడమేనని భవిష్యత్తులో వామపక్షాలు ఆయన ఆశయాలు ముందుకు తీసుకోవడంలో అందరూ




సహకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మరియు ఆ పార్టీ ప్రజాసంఘాల నాయకులు అశోక్, సూరి , యుసుప్ బాషా, మహబూబ్ బాషా, బజారి, గాజుల శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, నాగేష్ ,మహేంద్ర ,నాగేంద్ర, బలరాముడు, వీరేంద్ర ,పరమేష్ ,జ్యోతి వెంకటేష్ ,మనోహర్ ,సుధాకర్, రవి ,సుభాన్ ,సుంకన్న, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ బొంగు శ్రీనివాసులు మృతికి రెడ్యం సోదరులు సంతాపం

### కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పిన రెడ్యం సోదరులు



**ఖాజీపేట సెప్టెంబర్19(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన ఖాజీపేటలోని అగ్రహారంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొంగు.శ్రీనివాసులు 52 సంవత్సరాలు వయసుగల ఈయన మృతికి వై.సి.పీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం.వెంకటసుబ్బారెడ్డి, వై.సీ.పీ నేత కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రెడ్యం.చంద్రశేఖర్ రెడ్డి లు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. తీవ్ర అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందిన శ్రీనివాసులు మృతదేహాన్ని స్వగ్రామం అగ్రహారంలో వారిస్వగృహంలో శీను మృతదేహం పై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రీను కుమారులు ప్రశాంత్, శ్రీకాంత్, మణికంఠ, భార్య శ్రీమతి బొంగు సిద్దమ్మ, తల్లి శ్రీమతి బొంగు సిద్దమ్మలతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. మంచి మనిషి మాకు అత్యంత ఆప్తులు శీను పిన్న వయసులో మరణించడం అత్యంత బాధకరం, దురదృష్టకరమని రెడ్యాం సోదరులు ఆవేదన వ్యక్తపరిచారు. బొంగు.శ్రీనివాసులు కుటుంబానికి రెడ్యాం కుటుంబం అండగా ఉంటుందని రెడ్యాం సోదరులు భరోసా కల్పించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కుటుంబానికి ధైర్యము, స్థైర్యం,మనోనిబ్బ రం ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యాం సోదరులు తెలిపారు.



## ఏపీలోనూ హైడ్రా తరహా చర్యలు

- గత ప్రభుత్వంలో అనేక అక్రమ నిర్మాణాలు
- జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే సమావేశం
- గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి, సెప్టెంబర్ 18 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ రాష్ట్రం తరహాలో ఏపీలో కూడా హైడ్రాను తీసుకువస్తామని ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు. ఏపీలో కూడా చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నా యని ఆరోపించారు. గురువారం సచివాల యంలో మీడి యాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... త్వరలోనే ఏపీలో కూడా హైడ్రా తరహాలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పనిచేసిన ప్రజాప్రతినిధులే చాలా అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు చేశారు.

వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి కూల్చివేతలకు చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు.

జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు.



## బాలినేని బాటలో...

### ఉదయభాను రాజీనామా అంటూ ప్రచారం..

**అమరావతి, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. ఇప్పటికీ ఆ పరంపర కొనసాగుతోంది. బుధవారమే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వైసీపీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఇప్పుడు మరో ముఖ్యనేత నేత జగన్‌కు గుడ్‌బై చెప్పేం దుకు సిద్ధమయ్యారు. జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ నెల 22న పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేనలో చేరతారు. శుక్రవారం నాడు తన రాజీనామా అంశాన్ని బహిరంగంగా ప్రకటి స్తారని జోరుగా చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై.. నియోజకవర్గ కార్యకర్తలతో ఉదయభాను భేటీ అవనున్నారు. వైసీపీని వీడనున్న ఉదయభాను.. ఇప్పటికే జనసే న అధిష్టానంతో ఉదయభాను చర్చలు జరిపా రట. జనసేనాని సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సెప్టెంబర్ 22వ తేదీన ఉదయభాను జనసేన కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఉదయభాను.. రెండుసార్లు ప్రభుత్వ విప్‌గా పని చేశారు.

## తిరుమలని భ్రష్టు పట్టించారు

### మంత్రి నారా లోకేష్



**రేణిగుంట, సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక):** దేవుడు జోలికి వస్తే సర్వనాశనం అయిపోతారు నేను ఆనాడే చెప్పాను. 2019 నుండి 2024 వరకు ఆనాటి ప్రభుత్వంపై ఎన్డీఏ కూటమి జనసేన తెలుగుదే శం ఆనాటి ప్రభుత్వంపై అనేక విమర్శలు ఫిర్యాదులు చేసాము. మంత్రి లోకేష్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న పక్క ఆధారాలతో ల్యాబ్ రిపోర్టర్‌తో మాట్లాడుతున్నాను. లడ్డు తయారీ నాణ్యతలో, తూకంలో గోల్మాల్ జరిగిందని వీటిపై ఎంక్వయిరీ నిర్వహిస్తున్నామని, ముఖ్యం గా తిరుపతి తిరుమల దేవస్థానంపై అనేకసార్లు వారి అరాచక పాలనపై విమర్శించాం. తిరుమల భక్తులు అనేకసార్లు అన్నదానంపై, మరియు లడ్డు నాణ్యతపై మా దృష్టికి తీసుకొచ్చారు. దేవుడికి, భక్తులకు దూరం పెంచారని, వారి నిరంకుశ పాలన వల్ల టిటిడి భ్రష్టు పట్టిందని, తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న విషయం ల్యాబ్ రిపోర్టర్ ద్వారా ఆధారాలతో సహానిరూ పిస్తామన్నారు. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని దుయ్యబట్టారు. టీటీడీ రూల్స్‌ను పక్కనపెట్టి ట్రేడర్స్‌ను తీసుకొచ్చారన్నారు. ఢిల్లీ నుంచి ఆల్ఫా అనే సంస్థను తిరుమలకు తీసుకొచ్చారని.. ఆల్ఫా కంపెనీ విదేశాల నుంచి బటర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంది అని మాజీ ఈవో ధర్మారెడ్డి కమీషన్ కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కొత్త ఈవోని తీసుకొచ్చామని, తిరుపతి తిరుమల దేవస్థానంలో ప్రక్షాళన మొదలైందని, త్వరలోనే అన్ని నిజాలు తెలుస్తాయని ధ్వజమెత్తారు.

## తిరుమల లడ్డూ వివాదం



### అధికార విపక్ష పార్టీల మధ్య విమర్శలు

### కుటుంబంతో కలసి ప్రమాణం చేస్తామన్న వైవి

**అమరావతి, సెప్టెంబర్ 18 (ఆంధ్రపత్రిక):** తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో టీడీపీ, వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో విమర్శలు కొనసాగుతు న్నాయి. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన సంచలన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే ఈ వ్యాఖ్యలను వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారె డ్డి తీవ్రంగా ఖండించారు. ఆర్గానిక్ నెయ్యితోనే తాము నైవేద్యాలు, ప్రసాదాలు తయారు చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ల్యాబ్ నిర్ధారించింది. జులై 8న ప్రసాదం శాంపిల్స్‌ని ల్యాబ్‌కు పంపించగా జులై 17న ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చింది. ఆవు నెయ్యిలో సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదికలో స్పష్టమైంది. దీంతో కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ ద్వారా వైసీపీ బండారం బట్టబ యలైంది.

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల నెయ్యి ఉపయోగించారని సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి మాత్రమే ఉపయోగించామని, ఏ జంతువు నెయ్యి వాడలేదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై తిరుమల దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

## వరద బాధితులకు రూ.7 లక్షలు అందజేత

### సీఎం చంద్రబాబుకు నేరుగా అందించిన ఉండవల్లి శ్రీదేవి



**విజయవాడ, సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని కలిసి వరద బాధితులకు సహాయార్ధం 7 లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ మానవతా హృదయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులకు ప్రత్యక్షంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొని నైతిక ధైర్యంతో పాటు వారి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించి త్వరగా సామాన్య జనజీవనం ప్రారంభించేలాగా కృషి చేశారని అభినందించారు.

## రెండో బోటు తొలగింపు



**విజయవాడ, సెప్టెంబర్ 18 (ఆంధ్రపత్రిక):** ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న రెండో బోటును బెకెం ఇంజినీర్లు సరికొత్త ప్రణాళికతో బయటకు తీశారు. ఇనుప గడ్డర్లతో రెండు పడవలను అనుసంధానించి అడ్డుపడిన పడవను వెలికి తీశారు. నీటమునిగిన పడవను చైన్ పుల్లర్తో ఎత్తుకు లేపి బ్యారేజీ ఎగువన పున్నమి ఘాట్ వద్దకు చేర్చారు. బ్యారేజీ వద్ద ఇంకా మరో భారీ బోటు, మోస్తరు బోటు నదిలో ఉన్నాయి. శుక్రవారం మూడో బోటును ఒడ్డుకు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## విడదల రజినీపై చర్యలు



**అమరావతి, సెప్టెంబర్ 18 (ఆంధ్రపత్రిక):** మాజీ మంత్రి విడదల రజినీపై పల్నాడు జిల్లా యడ్లపాడు బాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యం హోం మంత్రి అనితకు ఫిర్యాదు చేసింది. తమ నుంచి రజనీ, ఆమె పీఏ గోపి రూ.2.50 కోట్లు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై సానుకూలంగా స్పందించిన హోం మంత్రి.. విచారణకు ఆదేశించారు. మాజీ మంత్రి రజిని అక్రమాలు ఇటీవల ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. జగనన్న కాలనీ పేరిట తమవద్ద భూములు సేకరించి కమీషన్ వసూలు చేశార ని, అవి ఇప్పించాలని జూన్‌లో చిలకలూరిపేట మండల రైతులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు మొరపెట్టుకున్నారు. చిలకలూరిపేట మండలం పసుమర్రుకు, గుడిపూడి గ్రామాల రైతుల నుంచి 200 ఎకరాలను మాజీమంత్రి రజిని అనుచరులు సేకరించారు. 32 మంది నుంచి తొలుత 50 ఎకరాలు సేకరించారు. ఈ వ్యవహారంలో తమకు రజిని నుంచి రూ.1.16 కోట్లు రావాల్సి ఉందని రైతులంతా పోలీసులు, ఎంపీకి విన్నవించుకోగా ఆ మొత్తాన్ని ఇప్పించారు.

## వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అదనపు ఇఓ తనిఖీలు



**తిరుమల, సెప్టెంబరు 19 (ఆంధ్రపత్రిక):** తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించేందుకు తన ప్రతిరోజు ఆకస్మి క తనిఖీల్లో భాగంగా టీటీడీ అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి గురువారం వైకుంఠం కంపార్ట్ మెంట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా, యాత్రికులకు వివిధ సమయాల్లో అందజేస్తున్న అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందించే నిర్దేశిత సమయాలను పరిశీలించారు. అదేవిధంగా కంపార్ట్ మెంట్ల విడుదల సమయాన్ని పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, విజిఓ సురేంద్ర, ఏఈఓలు శ్రీహరి, మునిరత్నం, ఏవీఎస్ఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి పలు వినతులు



**విజయవాడ, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర రవాణా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో గురువారం పలువురు తమ సమస్యలను విన్నవించి వినతి పత్రం అందచేశారు. అలాగే పలు సంఘాల నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు ఆందచేశారు. విన్నపాలు విని వినతులు స్వీకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వినతులను పరిశీలించి వెనువెంటనే పరిష్కారం చర్యలు చేపట్టాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

## నందిగం రిమాండ్ పొడిగింపు



### - మరో 14 రోజుల పాటు రిమాండ్

**అమరావతి, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు రిమాండ్‌ను పొడిగించారు. మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల రెండు రోజుల విచారణలో భాగంగా నందిగం సురేష్‌కు 45 ప్రశ్నలు వేసి పోలీసులు సమాచారం రాబట్టారు. అత్యధిక ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోయినా కేసు దర్యాప్తులో కీలకమైన నాలుగైదు ప్రశ్నలకు అవసరమైన సమాధానం చెప్పారని సమాచారం. వైకాపా కేంద్ర కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఉందని, దానికి హాజరుకావాలని సమాచారమిచ్చి పిలిపించారని, అందుకే తాను ఆరోజు అక్కడికి వెళ్లానని బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ పోలీసులకు వెల్లడించారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి కుట్ర జరిగిందని పోలీసులు నిర్ధరించుకున్నారు.

## ఏపీకి రూ.25కోట్ల విరాళం ప్రకటించిన ఆదానీ



**అమరావతి, సెప్టెంబర్ 19 (ఆంధ్రపత్రిక):** కుండపోత వర్షాలు, వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేసేందుకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. అదానీ ఫౌండేషన్ రూ.25 కోట్లు సాయం ప్రకటించింది. ఈ మేరకు గౌతమ్ అదానీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అపార నష్టం చవిచూసిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుకు సంబంధిత పత్రాలను అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ అందజేస్తున్న ఫొటోను షేర్ చేశారు.

## మౌలిక వసతుల కల్పనకు కేంద్రం పెద్దపీట



- అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల కృషి
- రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి వెల్లడి

**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 19(ఆంధ్రపత్రిక):** దేశం అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల కల్పన ముఖ్యమని భావించి రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వంటి వాటిపై కేంద్రంలోని ఎన్డీ యే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేస్తోందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. స్థానిక జె ఎన్ రోడ్డులోని ఆమె నివాసంలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కోసం 3 లక్ష కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. సంక్షేమానికి, దేశ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. గతంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్ దేశం ప్రధాని మోదీ హయాంలో 5వ స్థానానికి వచ్చిందని, రాబోయే 5 ఏళ్లలో 3వ స్థానానికి చేర్చాలని ప్రధాని చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని ఆమె సూచించారు. గ్రామ సడక్ యోజన 4వ దశ లోభాగంగా 25 వేల గ్రామాల అనుసందానికి శ్రీకారం చుట్టారని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. రు. 50,600 కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం, 8 కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. న్నదాతలైన రైతులకు కిసాన్ సమ్మన్ యోజన ద్వారా రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండిన నేరుగా రైతుల ఖాతాల్లో రు. 6వేలు రూపాయిలు మూడు విడత లుగా కేంద్రం అందిస్తోందని, ఇప్పటికే 17వ విడతగా ఈమేరకు రైతుల ఖాతాల్లో జమచేసిందని ఎంపీ పురందేశ్వరి వివరిస్తూ, దీంతో 3 లక్షల కోట్ల రూపాయలతో 12 కోట్ల రైతులకి లబ్ధి చేకూరింద న్నారు. ఇప్పటికీ దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. మరో పక్క సహకార రంగం పునర్జీవించడం చేసే ప్రక్రియ కూడా ప్రారంభ మైందని తెలిపారు. రైతుల కోరిక మేరకు ఉల్లి ఎగుమతి పన్ను శాతం 40 నుండి 20 శాతం కేంద్రం తగ్గించిందని అలాగే క్రుడ్ పామాయిల్, సోయా నూనె లపై దిగుమతి డ్యూటీ 12శాతం నుంచి 32 శాతానికి పెంచారని ఆమె తెలిపారు. అలాగే మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాటకు గత ప్రభుత్వం తెరతీసి, అమరావతిని నిర్వీర్యం చేసేశారని, రాజధాని లేని రాష్ట్రంగా చేశారని, అయితే అమరావతికి కేంద్రం 15వేల కోట్ల రూపాయలను ఇఎపి కింద కేంద్రం ఇస్తోందని ఆమె తెలిపారు. అధిక మెజార్టీలు ఇచ్చి అత్యధిక స్థానాలు ఎన్డీయే కూటమికి ఇచ్చిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేసారు. స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ (ఎస్.డి.ఆర్.ఎఫ్) నిధులు గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆమె పేర్కొంటూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మంచి ప్యాకేజీతో వరద బాధితులను ఆదుకుంటోందని ఎంపీ పురందేశ్వరి తెలిపారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com